http://www.agnidharanews.com

# అగ్నిధార

నిజాల నిప్పు కణిక

శుక్రవారం 12 సెప్టెంబర్ 2025

ఎడిటర్: చేగొండ రవి కుమార్ యాదవ్

పేజీలు : 5 వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad

## విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 80088 17828




## బీసీ రిజర్వేషన్ల బిల్లుపై
# గందరగోళం

### స్పందించిన రాజ్‌భవన్..


- బీసీ రిజర్వేషన్ల బిల్లుపై సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన న్యూస్ అవాస్తవమని రాజ్‌భవన్ అధికారులు స్పష్టం
- రిజర్వేషన్ల బిల్లుపై గవర్నర్ ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు
- గత కొన్ని గంటలుగా.. తెలంగాణలో 42% బీసీ రిజర్వేషన్లకు లైన్ క్లియర్ అయ్యిందని.. సోషల్ మీడియాలో, ప్రముఖ టీవీ ఛానల్స్‌లో ప్రచారం

హైదరాబాద్

తెలంగాణ బీసీ రిజర్వేషన్ల బిల్లుపై సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన న్యూస్ అవాస్తవమని రాజ్‌భవన్ అధికారులు స్పష్టం చేశారు. తెలంగాణ బీసీ రిజర్వేషన్ల బిల్లు ఇంకా పెండింగ్‌లోనే ఉందని తెలిపారు. రిజర్వేషన్ల బిల్లుపై గవర్నర్ ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని చెప్పారు. పలు గ్రామ పంచాయతీలను మున్సిపాలిటీల్లో.. విలీనం చేస్తూ.. - మిగతా3లో

## అసైన్డ్ భూములకు
# పట్టాలు

- సాదాబైనామా క్రమబద్ధీకరణ
- రైతులకు గుడ్‌న్యూస్ చెప్పిన తెలంగాణ సర్కార్..!
- 9.89 లక్షల మందికి ప్రయోజనం..
- రైతులు సాగు చేసుకుంటున్న భూములకు రిజిస్ట్రేషన్ చేసుకునే మార్గం
- 1970ల అప్రకటిత భూమి లావాదేవీలను సక్రమం చేస్తూ, సుమారు 11 లక్షల ఎకరాల భూములకు 13-బీ ప్రొసీడింగ్స్ జారీ అయ్యే అవకాశం
- ఇది రైతులకు రుణాలు, వారసత్వం, విక్రయం, భూమి రక్షణలో సహాయపడుతుంది




హైదరాబాద్

తెలంగాణలో అసైన్డ్ భూమి అనేది ప్రభుత్వం నిరుపేదలు, భూమిలేని కుటుంబాలు, వెనుకబడిన వర్గాలకు జీవనోపాధి కోసం ఉచితంగా కేటాయించే భూమి. ఈ భూమిని కేటాయించే ప్రధాన ఉద్దేశం పేదలు వ్యవసాయం చేసుకుని జీవనోపాధి పొందడం. వీటిని ముఖ్యంగా భూమి లేని కూలీలకు, పేద రైతులకు, వితంతువులు, వికలాంగులు, ఆర్థికంగా బలహీనంగా ఉన్న వారికి కేటాయిస్తారు. ఈ భూములను వేరే వాళ్లకు అమ్మడానికి వీలు లేదు. అయితే చాల కాలంగా ఆ భూములను సాగు చేసుకుంటున్న రైతులకు పట్టా లేక ఇబ్బందులకు - మిగతా3లో



## రాజకీయంగా లక్ష్యం చేసుకునేందుకు సోషల్ మీడియాలో పెయిడ్ క్యాంపెయిన్

- కేంద్ర రవాణా, రహదారులశాఖ మంత్రి నితిన్ గడ్కరీ
- 'మీ పరిశ్రమ పనిచేసే విధానం తరహాలోనే రాజకీయాలు కూడా పనిచేస్తాయి
- సోషల్ మీడియా పెయిడ్ క్యాంపెయిన్ జరుగుతోంది
- ఇది నన్ను రాజకీయంగా లక్ష్యంగా చేసుకునేందుకే
- ఇథనాల్ మిశ్రమం అనేది దిగుమతికి ప్రత్యామ్నాయం. కాలుష్య రహితమైంది



## ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్

- 10 మంది మావోయిస్టులు మృతి
- గరియాబాద్ ఈ30, ఎస్‌టీఎఫ్, కోబ్రా జవాన్లు ఆపరేషన్‌లో పాల్గొన్నారు.
- మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు మనోజ్ అలియాస్ మోడెం బాలకృష్ణ సహా 10 మంది మావోయిస్టులు మృతి

# మహారాష్ట్ర గవర్నర్ రాజీనామా

- గవర్నర్ పదవినుంచి వైదొలిగిన సి.పి.రాధాకృష్ణన్
- నూతన ఉపరాష్ట్రపతిగా ఎన్నికైన నేపథ్యంలో.. గవర్నర్ పదవికి రాజీనామా
- గుజరాత్ గవర్నర్ ఆచార్య దేవవ్రత్‌కు మహారాష్ట్ర గవర్నర్‌గా అదనపు బాధ్యతలు
- సి.పి.రాధాకృష్ణన్‌తో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము శుక్రవారం ప్రమాణం చేయించే అవకాశం



## జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తారు..
# అమలు చేయరు



- భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు
- క్రాస్ ఓటింగ్‌తో ఇండియా కూటమిలో ఐక్యత లేదని స్పష్టమైంది
- "తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రొఫెసర్లకు జీతాలు రావడం లేదు
- యూనివర్సిటీ హాస్టళ్లు అధ్వానంగా తయారయ్యాయి.

హైదరాబాద్

ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్‌తో ఇండియా కూటమిలో ఐక్యత లేదని స్పష్టమైందని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు అన్నారు. తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. "తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రొఫెసర్లకు జీతాలు రావడం లేదు. యూనివర్సిటీ హాస్టళ్లు అధ్వానంగా తయారయ్యాయి. కాంట్రాక్ట్ పద్ధతిలో యూనివర్సిటీలను నడుపుతూ భావితరాలను అంధకారంలోకి నెట్టివేస్తున్నారు. ఉస్మానియా యూనివర్సిటీకి వెళ్లి రూ.వెయ్యికోట్లు ఇస్తానని - మిగతా3లో



## నేపాల్ తాత్కాలిక ప్రధాని రేసులో కుల్మన్ ఘిసింగ్..

- ఎలక్ట్రికల్ ఇంజినీర్ కుల్మన్ ఘిసింగ్ ఆ రేసులో ఉన్నట్లు తెలుస్తోంది
- జెన్ జెడ్ నిరసనకారులు ఆయన మద్దుతు ఇస్తున్నట్లు తెలుస్తోంది.
- నేపాల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ చీఫ్‌గా ఉన్న ఆయన నేపాల్ తాత్కాలిక ప్రభుత్వానికి నాయకత్వం వహిస్తారని ఊహాగానాలు
- వాస్తవానికి ఆపద్ధర్మ ప్రధాని రేసులో కాఠ్మాండు మేయర్ బాలెన్ షా, మాజీ చీఫ్ జస్టిస్ సుశీల కర్కి ఉన్నారు



## నకిలీ మందులు.. 12 రాష్ట్రాలకు సరఫరా!

- ఆగ్రాలోని డ్రగ్ డిపార్ట్‌మెంట్, స్పెషల్ టాస్క్ ఫోర్స్‌లు సంయుక్తంగా నకిలీ మందుల వ్యాపారాన్ని ఛేదించాయి.
- హే మా మెడికో, బన్సాల్ మెడికల్ ఏజెన్సీలపై దాడి
- కోటి లంచం ఇవ్వడానికి ప్రయత్నించిన డైరెక్టర్ అరెస్ట్
- పుదుచ్చేరిలోని అక్రమ కర్మాగారాల నుండి 12 రాష్ట్రాలకు ఈ నకిలీ మందులు సరఫరా

## మేడారం ఆలయ అభివృద్ధికి
# మాస్టర్ ప్లాన్

- మేడారంలో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన.
- మేడారం అభివృద్ధికి రూ.150కోట్లు కేటాయించింది కాంగ్రెస్ సర్కార్
- జాతరకు ముందే అభివృద్ధి పనులు పూర్తి చేయాలని సీఎం ఆదేశాలు
- ఎంట్రీ, ఎగ్జిట్ మార్గాలు, జంపన్న వాగుపై చెక్ డ్యామ్‌తో సహా పలు అభివృద్ధి పనులపై సమీక్ష



వరంగల్/హైదరాబాద్

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈనెల 13వ తేదీన మేడారంలో పర్యటించనున్నారు. తన పర్యటనలో భాగంగా మేడారం అభివృద్ధి పనులపై సమీక్ష చేయనున్నారు. ఈ మేరకు సీఎం రేవంత్ కార్యాలయం ఓ ప్రకటన విడుదల చేసింది. 2026 జనవరి 28వ తేదీ నుంచి మేడారం జాతర జరుగనున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో మేడారం అభివృద్ధికి రూ.150కోట్లు కేటాయించింది కాంగ్రెస్ సర్కార్. జాతరకు ముందే అభివృద్ధి పనులు పూర్తి చేయాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటికే మేడారం ఆలయ అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ సిద్ధం చేయాలని అధికారులకు సీఎం రేవంత్ దిశానిర్దేశం చేశారు. మేడారంలో సీఎం పర్యటనలో భాగంగా జరిగే సమీక్షా సమావేశంలో ఆలయ మాస్టర్ ప్లాన్‌ను ఫైనల్ చేయనున్నారు. గద్దెల వద్ద నూతన నిర్మాణాలు, రోడ్ల విస్తరణ, భక్తులకు ఇబ్బంది లేకుండా ఎంట్రీ, ఎగ్జిట్ మార్గాలు, జంపన్న వాగుపై చెక్ డ్యామ్‌తో సహా పలు అభివృద్ధి పనులపై సమీక్ష చేసి సీఎం రేవంత్‌రెడ్డి కీలక ఆదేశాలు ఇవ్వనున్నారు.

# మహారాష్ట్ర గవర్నర్ రాజీనామా



**ముంబై :** భారత ఉపరాష్ట్రపతిగా ఎన్నికైన సీపీ రాధాకృష్ణన్ గురువారం మహారాష్ట్ర గవర్నర్ పదవికి రాజీనామా చేశారు. ఉపరాష్ట్రపతిగా నూతన బాధ్యతలు చేపట్టనున్న నేపథ్యంలో ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారు. శుక్రవారం నాడు ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో జరగనున్న కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆయనతో ప్రమాణ స్వీకారం చేయించనున్నారు. రాధాకృష్ణన్ రాజీనామాతో ఖాళీ అయిన మహారాష్ట్ర గవర్నర్ పదవికి తాత్కాలిక ఏర్పాట్లు చేశారు. గుజరాత్ గవర్నర్ ఆచార్య దేవవ్రత్‌కు మహారాష్ట్ర బాధ్యతలను అదనంగా అప్పగిస్తూ రాష్ట్రపతి భవన్ ఉత్తర్వులు జారీ చేసింది. ఇటీవల జరిగిన ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో మొత్తం 752 ఓట్లకు గాను ఆయనకు 452 ఓట్లు లభించాయి. మహారాష్ట్ర రాజ్ భవన్‌లో రాధాకృష్ణన్‌కు బుధవారం సత్కార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను రాజీపడని జాతీయవాదినని స్పష్టం చేశారు. గవర్నర్‌గా కొనసాగిన 13 నెలల కాలాన్ని ప్రజాజీవితంలో సంతోషకరమైన సమయంగా అభివర్ణించారు. పరిపాలనాపరంగా, రాజకీయంగా మహారాష్ట్ర తనకు ఎంతో నేర్పిందని ఆయన అన్నారు.

**ఆర్ఎస్ఎస్ నుంచి.. మంత్రిగా.. గవర్నర్‌గా ఉపరాష్ట్రపతి వరకు.. రాధాకృష్ణన్ ప్రస్థానం సాగిందీలా..!**

భారతదేశ 15వ ఉప రాష్ట్రపతిగా చంద్రపురం పొన్నుసామి రాధాకృష్ణన్ రాధాకృష్ణన్ ఎన్నికయ్యారు. ఇండి కూటమి అభ్యర్థి సుదర్శన్‌రెడ్డిపై ఆయన విజయం సాధించారు. రాధాకృష్ణన్‌కు 452 ఓట్లు లభించగా.. సుదర్శన్‌రెడ్డికి 300 ఓట్లు మాత్రమే లభించాయి. 15 ఓట్లు చెల్లలేదు. ఉపరాష్ట్రపతి ఎన్నికలో 98.4 శాతం పోలింగ్ నమోదయ్యింది. రాజ్యసభ జనరల్ సెక్రటరీ పిసి మోదీ ఉప రాష్ట్రపతి ఎన్నికల ఫలితాన్ని ప్రకటించారు. భారత ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో జాతీయ ప్రజాస్వామ్య కూటమి (ఎన్డీఏ) అభ్యర్థి సి.పి. రాధాకృష్ణన్ విజయం సాధించారు. రాధాకృష్ణన్‌కు 452 ఓట్లు రాగా, ప్రతిపక్ష అభ్యర్థి బి. సుదర్శన్ రెడ్డికి 300 ఓట్లు వచ్చాయి. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో మొత్తం 767 ఓట్లు పోలయ్యాయి. 752 చెల్లుబాటు కాగా, 15 చెల్లలేదు. ఉపరాష్ట్రపతి ఎన్నికకు మంగళవారం (సెప్టెంబర్ 9) ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పార్లమెంట్ హౌస్ లో ఓటింగ్ జరిగింది. మొత్తం 768 మంది ఎంపీలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. లోక్ సభ, రాజ్యసభతో సహా భారత పార్లమెంటులో మొత్తం 788 ఎంపీలు ఉన్నారు. ప్రస్తుతం ఉభయ సభల్లో 7 సీట్లు ఖాళీగా ఉన్నాయి. ఈ విధంగా, మొత్తం 781 ఎంపీలు ఓటు వేయాల్సి వచ్చింది. అందులో 13 మంది ఓటింగ్ లో పాల్గొనలేదు. వారిలో, బీఆర్ఎస్ నుండి నలుగురు, బీజేడీ నుండి ఏడు మంది, అకాలీదళ్ నుండి ఒకరు, ఒక స్వతంత్ర ఎంపీ ఓటు వేయలేదు. ఎన్డీఏ నుండి 427 మంది ఎంపీలు ఓటు వేశారు. రాజ్యసభ జనరల్ సెక్రటరీ పిసి మోదీ ఉప రాష్ట్రపతి ఎన్నికల ఫలితాన్ని ప్రకటించారు. ఆరోగ్య కారణాల వల్ల జగదీప్ ధంఖర్ తన పదవికి రాజీనామా చేయడంతో జూలై 21, 2025 నుండి ఉపరాష్ట్రపతి పదవి ఖాళీగా ఉంది. జగదీప్ ధన్‌కడ్ రాజీనామా తరువాత బీజేపీ రాధాకృష్ణన్‌ను ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ప్రకటించారు. సీపీ రాధాకృష్ణన్ పూర్తి పేరు చంద్రపురం పొన్నుసామి రాధాకృష్ణన్. అక్టోబర్ 20 , 1957లో తమిళనాడులోని తిరుప్పూర్‌లో జన్మించారు. 1985 నవంబర్ 25న, రాధాకృష్ణన్ ఆర్. సుమతిని వివాహం చేసుకున్నాడు. ఈ దంపతులకు ఇద్దరు పిల్లలు. జూలై 31, 2025 వరకు మహారాష్ట్ర 24వ గవర్నర్‌గా పనిచేశారు. ఆయన ఔఅం ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ప్రకటించడానికి ముందు వరకు. దీనికి ముందు, ఆయన ఫిబ్రవరి 2023 నుండి జూలై 2024 వరకు జార్ఖండ్ గవర్నర్‌గా పనిచేశారు. మార్చి-జూలై 2024 మధ్య, ఆయన తెలంగాణ గవర్నర్‌గా, పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్‌గా అదనపు బాధ్యతలు కూడా నిర్వహించారు. రాధాకృష్ణన్ గతంలో జార్ఖండ్, తెలంగాణ, పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్‌గా కూడా పనిచేశారు. కోయంబత్తూరు నుండి రెండుసార్లు ఎంపీగా ఎన్నికయ్యారు రాధాకృష్ణన్. తూత్తుకుడిలోని చిదంబరం కాలేజ్ నుంచి బీబీఏ డిగ్రీని పొందారు. 16 సంవత్సరాల వయస్సు లోనే రాధాకృష్ణన్ ఖీూతో పాటు భారతీయ జనసంఘ్ లాంటి సంస్థలతో ఆయనకు అనుబంధం ఏర్పడింది. రాధాకృష్ణన్ 1974లో భారతీయ జనతా పార్టీ పూర్వీకులైన భారతీయ జనసంఘ్ రాష్ట్ర కమిటీ సభ్యుడయ్యాడు. జనసంఘ్‌లో చేరడానికి ముందు, ఆయన రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్)లో చేరాడు. 1996లో, రాధాకృష్ణన్ తమిళనాడులోని బీజేపీ కార్యదర్శిగా నియమితులయ్యారు. ఆ తర్వాత 1998లో కోయంబత్తూర్ నుండి లోక్‌సభకు ఎన్నికయ్యారు. 1999లో రెండోసారి తిరిగి ఎన్నికయ్యారు. తన ఎంపీ పదవీకాలంలో, ఆయన పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ ఛైర్మన్‌గా పనిచేశారు. ప్రభుత్వ రంగ సంస్థల కోసం పార్లమెంటరీ కమిటీ (ఖూజలు), ఆర్థికంపై సంప్రదింపుల కమిటీ సభ్యుడిగా కూడా ఉన్నారు. రాధాకృష్ణన్ స్టాక్ ఎక్స్ఛేంజ్ కుంభకోణాన్ని దర్యాప్తు చేసే పార్లమెంటరీ ప్రత్యేక కమిటీలో కూడా సభ్యుడుగా ఉన్నారు. 2004 నుండి 2007 వరకు, రాధాకృష్ణన్ తమిళనాడు రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్నారు. 93 రోజుల పాటు కొనసాగిన ఆయన, 19 వేల కిలోమీటర్ల 'రథయాత్ర'కు కూడా నాయకత్వం వహించారు. జనంలో ఒక్కడిగా కోయంబత్తూరు వాజ్‌పాయిగా పేరు ప్రఖ్యాతలు సంపాదించుకున్నారు. 2004లో ంఎంఆఓఐతో బీజేపీ పొత్తులో ఆయన కీలక పాత్ర పోషించారు. రాధాకృష్ణన్ 2016 నుండి 2020 వరకు కేంద్ర సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ పరిధిలోని కొచ్చిలోని కాయిర్ బోర్డుకు ఛైర్మన్‌గా నియమితులయ్యారు. నాలుగు సంవత్సరాలు ఆ పదవిలో ఉన్నారు. ఆయన పదవీకాలంలో, భారతదేశం నుండి కాయిర్ ఎగుమతులు ఆల్-టైమ్ గరిష్ఠ స్థాయి రూ. 2,532 కోట్లకు చేరుకున్నాయి. 2020 నుండి 2022 వరకు ఆయన బీజేపీ కేరళకు అఖిల భారత ఇన్‌ఛార్జ్‌గా కూడా ఉన్నారు.

# నకిలీ మందులు.. 12 రాష్ట్రాలకు సరఫరా!



ఉత్తరప్రదేశ్‌లోని ఆగ్రాలో డ్రగ్ డిపార్ట్‌మెంట్, స్పెషల్ టాస్క్ ఫోర్స్ గత నెల 22న నకిలీ డ్రగ్ వ్యాపారాన్ని ఛేదించాయి. హే మా మెడికో, బన్సాల్ మెడికల్ ఏజెన్సీపై దాడి చేసి డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. వీటిని టెస్ట్ కోసం పంపగా అవి నకిలీవని తేలింది. అంటే ఈ డ్రగ్ మాఫియా.. షుగర్, గుండె రోగులకు నకిలీ మందులను విక్రయిస్తున్నారు. ఈ కేసులో పట్టుబడిన హే మా మెడికో డైరెక్టర్ హిమాన్షు అగర్వాల్ ఈ కేసులో రూ.1 కోటి లంచం ఇవ్వడానికి ప్రయత్నించాడు. అతను జైలులో ఉన్నాడు. బన్సాల్ మెడికల్ ఏజెన్సీకి చెందిన సంజయ్ బన్సాల్, అతని కుటుంబంలోని మరో ఇద్దరు సభ్యులు కూడా జైలులో ఉన్నారు.

**12 రాష్ట్రాలకు మందుల సరఫరా..**

ఈ నకిలీ మందులు పుదుచ్చేరికి చెందిన మీనాక్షి, శ్రీ అమన్ ఫార్మా నిర్వహిస్తున్న అక్రమ కర్మాగారాల్లో తయారు అయినట్లు అధికారులు అనుమానిస్తున్నారు. ప్రస్తుతం ఈ రెండు సంస్థలను అధికారులు మూయించారు. డ్రగ్స్ డిపార్ట్‌మెంట్, %ూఖీ% దర్యాప్తులో పుదుచ్చేరికి చెందిన మీనాక్షి ఫార్మా, శ్రీ అమన్ ఫార్మా నుండి రైలులో మందులు వస్తున్నాయని తేలింది. ఈ మందులు ఉత్తరప్రదేశ్‌తో పాటు ఆగ్రాకు చెందిన డ్రగ్ డీలర్ల ద్వారా 12 ఇతర రాష్ట్రాలకు సరఫరా చేయబడినట్లు కూడా వెల్లడైంది. ఈ నెల సెప్టెంబర్ 2, 3 తేదీలలో సెంట్రల్ డ్రగ్స్ స్టాండర్డ్ కంట్రోల్ ఆర్గనైజేషన్ పుదుచ్చేరి డ్రగ్ కంట్రోల్ డిపార్ట్‌మెంట్ సంయుక్త బృందం మీనాక్షి ఫార్మాపై దాడి చేసింది. కొలెస్ట్రాల్, షుగర్, గుండె రోగులకు ఇచ్చే రోసువాస్ 20, 40mg మాత్రలు సహా 14 నమూనాల ను హే మా మెడికో నుండి పరీక్ష కోసం పంపారు. ఈ మందులను తయారు చేసే కంపెనీ సన్ ఫార్మా, ఈ మందులను కంపెనీ తయారు చేయలేదని తెలిపింది. అసిస్టెంట్ డ్రగ్ కమిషనర్ అతుల్ ఉపాధ్యాయ్ ఈ విషయం తెలిపారు.

**నకిలీ మందులు**

బన్సాల్ మెడికల్ ఏజెన్సీ నుండి స్వాధీనం చేసుకున్న అమరిల్ మాత్రలను డయాబెటిస్ రోగులకు అమరిల్ మాత్రలు సహా 10 ఔషధాలను తయారు చేసే సనోఫీ ఇండియా లిమిటెడ్ కంపెనీకి పంపినట్లు అతుల్ ఉపాధ్యాయ్ తెలిపారు. సనోఫీ ఇండియా లిమిటెడ్ కూడా అమరిల్ మాత్రలను తాము తయారు చేయలేదని తెలిపింది. రోగులకు నకిలీ మందులు అమ్ముతున్నట్లు నివేదిక స్పష్టం చేసింది. 78 లక్షల విలువైన అల్లెగ్రా 120 రకాల మాత్రలను కూడా స్వాధీనం చేసుకున్నారు. క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయగా, అన్ని మాత్రలకు ఒకే బ్యాచ్ నంబర్, తయారీ తేదీ ఉన్నట్లు తేలింది, అయితే ప్రతి స్ట్రిప్‌లో వేర్వేరు వివరాలు ఉండాలి. బన్సాల్ మెడికల్ ఏజెన్సీ నుండి 80 వేల అల్లెగ్రా 120 మాత్రల బ్యాచ్ నంబర్ (5NG001) కొనుగోలు, అమ్మకానికి సంబంధించిన పత్రాలను స్వాధీనం చేసుకున్నారు.

# భారత్‌తో 'మసాలా డీల్' కోసం ట్రంప్ టారిఫ్ గేమ్స్!

**ఇంటర్నెట్‌డెస్క్:** అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హఠాత్తుగా భారత్‌పై అక్కసు వెళ్లగక్కడం ఓ వ్యూహం ప్రకారమే చేస్తున్నారు. ఒక దశలో ఆయన ఐరోపా సమాఖ్య కు కూడా భారత్‌పై 100శాతం పన్నులు విధించాలని డిమాండ్ చేశారు. మాస్కోను శిక్షించాలంటే ఇలా చేయాలంటూ ఓ వింత వాదన వినిపించారు. ఆ తర్వాత ప్రధాని మోదీ తన మిత్రుడని.. భారత్‌తో ఓ ఒప్పందం కుదురుతుందని మళ్లీ స్వరం మార్చారు. గతంలో అమెరికా ఇటువంటి వైఖరిని అనుసరించడాన్ని భారత్ చూసింది. ఓ చేతిలో క్యారెట్, మరో చేతిలో కర్ర పట్టుకొన్న చందాన దీని వ్యవహారశైలి ఉంది. భారత్ విషయంలో తియ్యటి కబుర్లు చెబుతూనే.. ఐరోపా సమాఖ్యను ఉసిగొల్పుతున్నారు.

ట్రంప్ మాటలు నిజమే అని నమ్మడం ప్రమాదకరమని ఆర్థిక నిపుణులు అభిప్రాయపడ్డారు. సరళంగా జరుగుతున్న భారత్-అమెరికా వాణిజ్య చర్చలు ఆయన పరస్పర విరుద్ధ ప్రకటనల కారణంగా సంక్లిష్టంగా మారాయన్నారు. ఐరోపా సమాఖ్యను ఉసిగొల్పడం, భారత్‌తో చర్చలు జరుపుతానని చెప్పడం, టారిఫ్‌లను 50శాతానికి పెంచడం దీనికి బలమైన ఉదాహరణలుగా కనిపిస్తున్నాయి. భారత్‌ను మసాలా డీల్స్ మ్యూచువల్లీ అగ్రీడ్ సెటిల్‌మెంట్స్ అచీవ్డ్ థ్రూ లివరేజ్డ్ ఆర్మ్-ట్విస్టింగ్) ట్రాప్‌లోకి నెట్టాలని ప్రయత్నిస్తున్నారని ఇప్పటికే నివేదికలు వెలువడ్డాయి. అంటే అధికార బలంతో పరస్పర అంగీకారంతో ఒప్పందాలు చేసుకొనేలా ఒత్తిడి పెంచడం. వీటిని చేసుకొంటే భారత్‌కు ఎటువంటి ప్రయోజనం ఉండదని పేర్కొన్నాయి. కేవలం ట్రంప్ చేష్టలను తాత్కాలికంగా ఆపించేందుకు.. మన ఎగుమతిదారులను బలి చేయాల్సి ఉంటుందని.. భవిష్యత్తులో వాషింగ్టన్ కుట్రలకు వారు మరింత తేలిగా బాధితులవుతారని హెచ్చరించాయి.



**నాడు జీటీఆర్ఐ ఏం చెప్పిందంటే..**

ట్రంప్ కార్యవర్గం ముఖ్యంగా భారత్‌లో వ్యవసాయ రంగంలో వాటా కోసం తీవ్ర స్థాయిలో ఒత్తిడి పెంచుతుందని ఇప్పటికే గ్లోబల్ ట్రేడ్ రీసెర్చి ఇనిషియేటివ్ కూడా ప్రభుత్వాన్ని హెచ్చరిస్తూ జులైలో ఓ నివేదిక విడుదల చేసింది. ట్రంప్ కార్యవర్గం ఆశిస్తున్న డీల్స్ రాజకీయంగా అస్థిరమైనవని, ఆర్థికంగా వినాశకరమైనవని వెల్లడించింది. వీటిని అంగీకరిస్తే కోలుకోలేనివిధంగా నష్టపోవాల్సి ఉంటుందని పేర్కొంది. ముఖ్యంగా ట్రంప్‌నకు బాగా ఇష్టమైన మసాలా డీల్స్ ఏకపక్షంగా ఉంటాయని హెచ్చరించింది. భాగస్వామ్య దేశాలు అమెరికా వస్తువులపై టారిఫ్‌లను తగ్గించేలా చేయడమే కాకుండా వాటికి ఎటువంటి రాయితీలు అందనీయరని చెప్పింది. ఇంత చేసినా భవిష్యత్తులో తిరిగి టారిఫ్‌లు విధించరనే హామీ లేదని జీటీఆర్ఐ వెల్లడించింది. అసలు ఈ డీల్స్ దీర్ఘకాలిక ఆర్థిక ప్రయోజనాల కోసం కాకుండా తాత్కాలిక రాజకీయ లక్ష్యాల కోసమే ఉద్దేశించినవని పేర్కొంది. భారత్ ఒక్కటే కాదు ట్రంప్ నుంచి ఇలాంటి బెదిరింపులు అందుకొన్న దేశాలు డజన్ల సంఖ్యలో ఉన్నాయని చెప్పింది. ఇలాంటి మసాలా డీల్స్‌ను తప్పించుకోవాలంటే అమెరికా వస్త్రాలు, రత్నాలు, ఆభరణాలు, ఔషధాలు, ఆటోమొబైల్ మార్కెట్లలో మన దేశ ఉత్పత్తులకు ఎంత అవకాశాలు దక్కుతున్నాయో అన్న అంశంపై భారత్ తొలుత స్పష్టత తెచ్చుకోవాలి. ఎందుకంటే టారిఫ్‌ల పెంపు ఇప్పటికే ఎగుమతులు, జీడీపీ అంచనాలపై ప్రభావం చూపించాయి. కచ్చితంగా చర్చలు జరిపే బృందం ప్రస్తుతం ఉన్న టారిఫ్‌లను వెనక్కి తీసుకొనేటట్లు, ఆచరణ సాధ్యమైన పరిష్కారాలు, బలమైన మార్కెట్ అనుమతులు సాధించేందుకు ఒత్తిడి పెంచాల్సి ఉంటుంది. లేకపోతే మనకు అందే ప్రతి రాయితీని ట్రంప్ ఒక్క పోస్టుతో దూరం చేసే ప్రమాదం ఉంది. భారత బృందం 2030 నాటికి ఇరుదేశాల వాణిజ్యాన్ని 500 బిలియన్ డాలర్లకు చేర్చేలా ప్రయత్నాలు చేయాలి. ఈక్రమంలో అమెరికా చేపట్టిన నాన్ టారిఫ్ చర్యలను కూడా పరిష్కరించుకోవాల్సి ఉంటుంది. వీటిల్లో కస్టమ్స్ వాల్యుయేషన్ నిబంధనలు, దిగుమతి లైసెన్స్‌లు, వాణిజ్య సంబంధిత పెట్టుబడుల్లో సమస్యలు వంటివి పరిష్కరించుకోవాలి. ఈ ఒప్పందం భారత్ ఆర్థిక శక్తిసామర్థ్యాలు, లౌక్యానికి చిహ్నంగా ఉంటుంది. ట్రంప్‌నకు పట్టు విడుపులతో ఇతర దేశాలతో ఆటలాడటం సరదా కావచ్చు.. కానీ, వాషింగ్టన్ నుంచి వచ్చే అనూహ్య మార్పులకు ఇబ్బందిపడటం భారత్‌కు సాధ్యం కాదని నిపుణులు అంటున్నారు.

## రాజకీయంగా లక్ష్యం చేసుకునేందుకు సోషల్ మీడియాలో పెయిడ్ క్యాంపెయిన్




ఈ20 బ్లెండింగ్ పెట్రోల్‌కు వ్యతిరేకంగా తనను రాజకీయంగా లక్ష్యం చేసుకునేందుకు సోషల్ మీడియాలో పెయిడ్ క్యాంపెయిన్ నడుస్తుందని కేంద్ర రవాణా, రహదారులశాఖ మంత్రి నితిన్ గడ్కరీ ఆరోపించారు. ఆటోమొబైల్ తయారీదారుల సంఘం వార్షిక సమావేశంలో కేంద్రమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈ20 బ్లెండింగ్ పెట్రోల్ విమర్శలపై నితిన్ గడ్కరీ ఎదురుదాడి చేశారు. పెట్రోల్‌లో ఇథనాల్ బ్లెండింగ్‌పై అడిగిన పలు ప్రశ్నలకు ఆయన సమాధానం ఇచ్చారు. ఆటోమొబైల్ తయారీదారులు, ఆటోమోటివ్ రీసెర్చ్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా వంటి సంస్థలు పెట్రోల్‌లో ఇథనాల్ బ్లెండింగ్‌పై తమ పరిశోధనలను పంచుకున్నాయని గడ్కరీ తెలిపారు. 'మీ పరిశ్రమ పనిచేసే విధానం తరహాలోనే రాజకీయాలు కూడా పనిచేస్తాయి. సోషల్ మీడియా పెయిడ్ క్యాంపెయిన్ జరుగుతోంది. ఇది నన్ను రాజకీయంగా లక్ష్యంగా చేసుకునేందుకే. దాంట్లో ఎలాంటి వాస్తవం లేదు. ప్రతీది స్పష్టంగా ఉంది. ఇథనాల్ మిశ్రమం అనేది దిగుమతికి ప్రత్యామ్నాయం. కాలుష్య రహితమైంది. స్వదేశీ' అని గడ్కరీ తెలిపారు. భారత్ శిలాజ ఇంధనాల దిగుమతిపై భారీ మొత్తాన్ని ఖర్చు చేస్తుందని గడ్కరీ తెలిపారు. శిలాజ ఇంధన దిగుమతులను తగ్గించడానికి, ఆదా చేసిన మొత్తాన్ని భారత ఆర్థిక వ్యవస్థలో పెట్టుబడి పెట్టడానికి ప్రయత్నించడం మంచి చర్య కాదా? అని ఆయన ప్రశ్నించారు. 'మక్కజొన్న నుంచి ఇథనాల్‌ను తయారు చేస్తాం. ఈ చర్య రైతులకు రూ.45వేల కోట్ల ప్రయోజనం చేకూర్చింది' అని పేర్కొన్నారు.

## నేపాల్ తాత్కాలిక ప్రధాని రేసులో కుల్మన్ ఘిసింగ్..




నేపాల్‌లో రాజకీయ సంక్షోభం నెలకొన్న విషయం తెలిసిందే. అయితే ఆపద్ధర్మ ప్రధాని రేసులో కొత్త వ్యక్తి దూసుకొచ్చారు. ఎలక్ట్రికల్ ఇంజినీర్ కుల్మన్ ఘిసింగ్ ఆ రేసులో ఉన్నట్లు తెలుస్తోంది. జెన్ జెడ్ నిరసనకారులు ఆయన మద్దుతు ఇస్తున్నట్లు తెలుస్తోంది. నేపాల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ చీఫ్‌గా ఉన్న ఆయన నేపాల్ తాత్కాలిక ప్రభుత్వానికి నాయకత్వం వహిస్తారని ఊహాగానాలు వినిపిస్తున్నాయి. కుల్మన్ ఘిసింగ్‌కు అధికార వర్గాల్లో మంచి గుర్తింపు ఉన్నది. ఆయనకు క్లీన్ ఇమేజ్ ఉంది. దేశంలో విద్యుత్తు సమస్యను తీర్చిన వ్యక్తిగా ఆయన్ను గుర్తిస్తారు. వాస్తవానికి ఆపద్ధర్మ ప్రధాని రేసులో కాఠ్మాండు మేయర్ బాలెన్ షా, మాజీ చీఫ్ జస్టిస్ సుశీల కర్కి ఉన్నారు. కానీ వాళ్లను వెనక్కి నెడుతూ కుల్మన్ ఘిసింగ్ ముందుకు వచ్చారు. బాలెన్ షా, సుశీల కుర్కిలు.. తాత్కాలిక ప్రధాని బాధ్యతలు చేపట్టేందుకు ఆసక్తిగా లేనట్లు తెలుస్తోంది. మాజీ జడ్జీలు ప్రధానులు కాలేరని రాజ్యాంగం చెబుతున్నట్లు కొందరు నిరసనకారులు వాదించారు. సుశీల వయసు 73 ఏళ్లు కావడంతో.. ఆ లేట్ ఏజ్‌లో ఆమె దేశాన్ని లీడ్ చేయలేరని విమర్శలు వచ్చాయి. కుల్మన్ ఘిసింగ్ ఇండియాలోని జెంషెడ్‌పూర్‌లో ఉన్న రీజినల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ చదివారు. ఆ తర్వాత నేపాల్‌లోని పుల్‌చోక్ ఇంజినీరింగ్ కాలేజీలో విద్యను పూర్తి చేశారు. ఎంబీఏ కూడా చదివారాయన.

## ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్



**చర్ల:** ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. గరియాబంద్ జిల్లాలో భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు చోటు చేసుకున్నాయి. ఈ కాల్పుల్లో మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు మనోజ్ అలియాస్ మోదెం బాలకృష్ణ సహా 10 మంది మావోయిస్టులు మృతి చెందారు. మృతుల్లో ఒడిశా రాష్ట్ర కమిటీ సభ్యుడు ప్రమోద్ యారఫ్ పాండు కూడా ఉన్నారు. సంఘటన స్థలి నుంచి మృతదేహాలతోపాటు పెద్ద ఎత్తున ఆయుధాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గరియాబాద్ ఈ30, ఎస్‌టీఎఫ్, కోబ్రా జవాన్లు ఆపరేషన్‌లో పాల్గొన్నారు. గరియాబంద్ ఎస్పీ నిఖిల్ రఖేచా ఎన్‌కౌంటర్‌ని పర్యవేక్షిస్తున్నారు.

## నేపాల్ బిలియనీర్ ఇల్లు లూటీ



నేపాల్‌లో సోషల్ మీడియాపై నిషేధంతో శాంతియుతంగా మొదలైన విద్యార్థుల ఉద్యమం ఉగ్ర రూపం దాల్చిన సంగతి తెలిసిందే. బయటిశక్తుల విధ్వంసకర ఉద్యమ ఎగబోతతో నివురుగప్పిన నిప్పులా తయారై తాత్కాలిక ప్రభుత్వానికి కంటిమీద కనుకులేకుండా చేస్తోంది. దాంతో సైన్యంరంగంలోకి దిగి దేశవ్యాప్త కర్ఫ్యూను కఠినంగా అమలుచేస్తోంది. ఈ క్రమంలో నేపాల్ బిలియనీర్ ఉపేంద్రమహతో నివాసంపై జనరేషన్-జెడ్ యువత దాడి చేసి, లూటీ చేసి, ధ్వంసం చేశారనే వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. నేపాల్‌లోని మూడో అత్యంత సంపన్న వ్యక్తిగా గుర్తింపు పొందిన ఉపేంద్ర మహతో ఇంటిపై దాడి జరిగినట్లు సమాచారం. ఈ దాడి జరిగినప్పుడు మహతో రష్యాలోని మాస్కోలో ఉన్నారని స్థానిక మీడియా చెబుతోంది. మరో వైపు, అనేక వ్యాపార సంస్థలను కూడా లక్ష్యంగా చేసుకున్న ఆందోళనకారులు.. పగటిపూట ఒక సూపర్ మార్కెట్‌ను పురుషులు, మహిళలు లూటీ చేస్తున్న వీడియో కూడా సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. చేతికి ఆరో వేలుగా అతుక్కుపోయిన స్మార్ట్‌ఫోన్‌లో సోషల్ మీడియా యాప్స్ అనేవి ఓ రకంగా ఆత్మ వంటివి. అలాంటి ఆత్మను చంపేస్తామంటూ ఊరుకోబోమంటూ తెలియజేప్పేందుకే శాంతియుత నిరసన ర్యాలీలు చేపట్టామని నేపాల్‌లోని జెన్ జెడ్ యువత చెబుతోంది. దేశాన్ని చీడపీడలా తొలిచేస్తున్న అవినీతి, వారసత్వ రాజకీయాలు, ఉన్నతవర్గాల విలాసవంత జీవనాన్ని ప్రశ్నించేందుకు కదం తొక్కామని, మూడ్రోజులుగా జరుగుతున్న హింసాత్మక ఘటనలతో తమకు ఎలాంటి సంబంధం లేదని జెన్ జెడ్ విద్యార్థులు, యువజన సంఘాలు స్పష్టంచేశాయి. రాజకీయ అవకాశవాదులు ఉద్యమకారుల మాటున నిరసనకార్యక్రమాల్లో దూరిపోయి నేపాల్‌ను అగ్నిగుండంలా మార్చేశారని విద్యార్థులు ఆరోపిస్తున్నారు.

# రాజాసింగ్‌కు అర్ధమైనట్టుందే



**హైదరాబాద్ :** బీజేపీకి రాజీనామా చేసిన గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ ఇప్పుడు బీజేపీ చుట్టూ తిరుగుతున్నారు. తాను రాజీనామా చేసినందుకు యూపీ సీఎం ఆదిత్యనాథ్ ఫోన్ చేసి తిట్టారని ఆయన చెబుతున్నారు. హైదరాబాద్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పార్టీ హైకమాండ్ నుంచి కొంత మంది తనతో టచ్ లో ఉన్నారని వారు ఎప్పుడు ఆహ్వానిస్తే అప్పుడు బీజేపీలో చేరుతానని ప్రకటించారు. అయితే ఇప్పుడు కూడా ఆయన కిషన్ రెడ్డిపై తీవ్ర విమర్శలుచేస్తున్నారు. పార్టీకి రాజీనామా చేసిందున.. ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని కొంత మంది బీజేపీ నేతలు ఆయనను డిమాండ్ చేస్తున్నారు. దీనిపై రాజాసింగ్ స్పందించారు. తాను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయబోనని, కిషన్ రెడ్డి ఎంపీ పదవికి రాజీనామా చేస్తే తానూ రాజీనామా చేసి, ఇద్దరూ స్వతంత్ర అభ్యర్థులుగా ఎన్నికల్లో పోటీ చేసి ఎవరి బలం ఏమిటో నిరూపించుకుందామని సవాల్ విసిరారు. "తెలంగాణలో బీజేపీ నాశనం అయింది కిషన్ రెడ్డి వల్లే. ఆయనే వెనుక ఉండి తనపై తప్పుడు చేయిస్తున్నారు" అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రస్తుత తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచంద్రరావు రబ్బర్ స్టాంప్ లా పని చేస్తున్నారని ఆరోపించారు. తాజాగా ఆయన ప్రకటించిన రాష్ట్ర కమిటీపై రాజాసింగ్ విమర్శలు గుప్పించారు. ఆ కమిటీ వేసింది ..రామచంద్రరావా..కిషన్ రెడ్డా అని ప్రశ్నించారు. ఈ కమిటీతో తెలంగాణలో బ జేపీ అధికారంలోకి వస్తే తాను రాజకీయ సన్యాసం తీసుకుంటాన్నారు. "బీజేపీకి ఎవరు అధ్యక్షుడు అయితే తెలంగాణలో అధికారంలోకి వస్తుందో త్వరలో మరో ప్రెస్ మీట్‌లో చెప్తాను" అని ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ బీజేపీ అధ్యక్ష పదవి కోసం పోటీ పడిన ఆయనకు ఆ చాన్స్ దక్కకపోవడం, తనకు నామినేషన్ వేసే చాన్స్ కూడా ఇవ్వలేదని ఆరోపిస్తూ.. పార్టీకి రాజీనామా చేశారు. పదే పదే ఆయన పార్టీని ధిక్కరించి పార్టీ నేతలపై విమర్శలు చేస్తున్నందున.. ఆయన రాజీనామాను పార్టీ హైకమాండ్ కూడా వెంటనే అంగీకరించింది. దాంతో ఆయన మాజీ బీజేపీ నేత అయ్యారు. అయితే ఆయన వేరే పార్టీల్లో చేరట్లేదు. తనకు బీజేపీ తప్ప మరో పార్టీ సరిపడదని అంటున్నారు. ఆయన ఇప్పటికీ రాష్ట్ర నేతలపై విమర్శలు చేస్తూనే ఉన్నారు. పార్టీతో సంబంధం లేకుండానే ఇలా చేస్తున్న ఆయనకు.. పార్టీలోకి రానిస్తే మరింత రచ్చ చేస్తారని.. ఆయనను పార్టీలోకి ఆహ్వానించేందుకు ఎవరూ సిద్ధపడే అవకాశం లేదు. సైలెంట్ గా ఉండి.. మళ్లీ బీజేపీలో చేరాల్సిన ఆయన.. పదే పదే రాష్ట్ర నేతలపై విమర్శలు చేస్తూ.. బీజేపీలోకి తనకు ఎంట్రీ లేకుండా చేసుకుంటున్నారని బీజేపీ నేతలు అంటున్నారు.

# ఖమ్మంలో రోప్‌వే, తీగల వంతెన, రిటైనింగ్ వాల్స్




**ఖమ్మం :** ఖమ్మం జిల్లాలో పలు అభివృద్ధి ప్రాజెక్టులు పట్టాలెక్కాయి. అయితే వేగం పుంజుకోకపోవడానికి కారణం.. భూ సేకరణ సమస్య. ఈ ప్రాజెక్టులు ఖమ్మం జిల్లాకు వచ్చిన తర్వాతనే అక్కడ చుట్టుపక్కల ప్రాంతాల స్థలాలకు ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. దీంతో నిర్మాణాలకు కావాల్సిన భూమిని ఇచ్చేందుకు యజమానులు ఒప్పుకోవడం లేదు. ధరలు అధికంగా ఉండటంతో.. ప్రభుత్వానికి స్థలాలు అప్పగించేందుకు నిరాకరిస్తున్నారు. అయితే దీనిపై త్వరలోనే కదలికి వచ్చి.. ప్రాజెక్ట్ పనులు పూర్తి కానున్నాయి. ఖమ్మం జిల్లా కేంద్రంలో అభివృద్ధి పనులు ఊపందుకోవడంలో భూసేకరణ ప్రధాన సమస్యగా మారింది. భూముల ధరలు రోజురోజుకూ పెరుగుతుండటంతో నిర్వాసితులను ఒప్పించడం రెవెన్యూ అధికారులకు సవాల్‌గా మారింది. అభివృద్ధి ప్రాజెక్టులు సమయానికి పూర్తయ్యేలా ప్రభుత్వ యంత్రాంగం కృషి చేస్తున్నప్పటికీ.. భూసేకరణలో ఎదురయ్యే ప్రతిబంధకాలు వేగాన్ని తగ్గిస్తున్నాయి. ఖమ్మం ఖిల్లాలో రూ. 29 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న రోప్‌వే ప్రాజెక్ట్ మొదటి అడ్డంకిని అధిగమించింది. తొమ్మిది ఇళ్లకు పరిహారం అందించడంతో నిర్మాణం కోసం మార్గం సుగమమైంది. నాలుగు క్యాబిన్ల తయారీ, టవర్ల పనులు వర్క్‌షాప్‌లో జరుగుతున్నాయి. లోయర్, అప్పర్ స్టేషన్లు సిద్ధం చేస్తే 2026 ఆగస్టు నాటికి రోప్‌వే ప్రజలకు అందుబాటులోకి రానుంది. గతేడాది మున్నేరు నది ఉప్పొంగడంతో పరిసర ప్రాంతాలు మునిగిపోయాయి. భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు రాకుండా ఉండేందుకు ప్రభుత్వం రూ. 690 కోట్లతో 17 కిలోమీటర్ల రిటైనింగ్ గోడలు నిర్మిస్తోంది. ఇందుకోసం 239 ఎకరాల భూమి అవసరం. ప్రభుత్వ భూమిపై కొంతమేర పనులు పూర్తవగా.. ప్రైవేటు భూమి సేకరణలో ఆటంకం తలెత్తింది. అధికారులు 2026 జూన్ లోగా ఈ పనులు ముగించాలని నిర్ణయించారు. నగర శుద్ధి వ్యవస్థను బలోపేతం చేసేందుకు రూ. 239 కోట్లతో భూగర్భ మురుగుకాల్వలు మరియు ఎస్టీపీలు నిర్మిస్తున్నారు. పుట్టకోటలో 9.50 ఎంఎల్‌డీ సామర్థ్యం గల ప్లాంట్‌కు సమస్యలు లేకపోవడంతో పనులు వేగంగా సాగుతున్నాయి. అయితే ధంసలాపురంలో ప్రైవేటు భూమి కారణంగా అడ్డంకులు ఎదురవుతున్నాయి. హైదరాబాద్ తరహాలో రూ. 183 కోట్లతో ఖమ్మం కాల్వొడ్డు ప్రాంతంలో తీగల వంతెన నిర్మాణం జరుగుతోంది. 167 సెగ్మెంట్లలో ఇప్పటివరకు 100 ఏర్పాటు చేశారు. వరదల కారణంగా కొన్ని పనులు ఆగిపోవడంతో ఆలస్యం ఏర్పడింది. ప్రభుత్వం విడుదల చేసిన నిధులు సరిపోక, కాంట్రాక్టర్లు పనులు నెమ్మదిగా కొనసాగిస్తున్నారు. 2026 మార్చి నాటికి ఈ ప్రాజెక్ట్ పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణానికి భూములు ఇచ్చిన రైతులు, గృహ యజమానులకు ప్రత్యామ్నాయ స్థలాలను అందించేందుకు సర్కారు వెంచర్‌ను సిద్ధం చేస్తోంది. దీంతో భూసేకరణపై ఉన్న అభ్యంతరాలు తొలగి, పనులు వేగంగా పూర్తయ్యే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు.

# మనిషి ప్రమేయం లేకుండానే ఒక్క నిమిషంలో 200 కార్లు పార్కింగ్



**హైదరాబాద్ :** హైదరాబాద్ మెట్రో రైల్వే లిమిటెడ్. పిపిపి విధానంలో ఇప్పటికే 10 అంతస్థుల పార్కింగ్ భవనం నాంపల్లిలో సిద్ధం చేసింది. దేశంలో మరెక్కడాలేని సరికొత్త కార్ పార్కింగ్ అనుభూతుని అతి త్వరలో హైదరాబాద్ నగరవాసులకు అందించబోతోంది. హైదరాబాద్ నగరం ఎంత వేగంగా అభివృద్ధి చెందుతుందో అంతేస్థాయిలో జనాభా పెరుగుదల, వాహనాల రద్దీ విపరీతంగా పెరిగిపోతోంది. కారు పార్క్ చేయాలంటే నగరవాసులకు పట్టపగలు చుక్కలు కనిపిస్తున్నాయి. రద్దీ మాల్స్ లో అయితే సెల్లార్ లో కార్ పార్క్ చేయడం , పార్కింగ్ నుండి బయటకు తీయడం అంటే పద్మవ్యూహంలోకి వెళ్లి వచ్చామా అన్నంతలా నరకం చూస్తున్నారు. కారులో మనిషి లేకుండానే క్షణాల్లో కార్ పార్క్ చేయడం , పార్కింగ్ లొకేషన్ నుండి అంతే వేగంగా మనిషి లేకుండానే కారు ను పార్కింగ్ ఏరియా నుండి బయటకు తెచ్చేయడం ఈ మల్టీలెవిల్ ఆటోమేటెడ్ కార్ పార్కింగ్ ప్రత్యేకత. ఈ తరహా అత్యాధునికమైన మల్టీలెవిల్ జర్మనీ టెక్నాలజీ కార్ పార్కింగ్ విధానం మన దేశంలో మరెక్కడా లేదు. 2వేల చదరపు గజాల ప్రభుత్వ స్థలంలో 102 కోట్ల వ్యయంతో పబ్లిక్ ప్రవేటు భాగస్వామ్యంతో ఈ భవనం నిర్మించారు. నాంపల్లి మెట్రో స్టేషన్ నుండి గాంధీ భవన్ కు వెళ్లే ప్రధాన రహదారి ప్రక్కన జర్మనీకి చెందిన నోవమ్ ఈ నిర్మాణ పూర్తి చేసింది. మొత్తం 15 అంతస్థుల భవనంలో 3 బేస్ మెంట్ లు, 7 పై అంతస్థులు మొత్తంగా 10 అంతస్థులు కేవలం పార్కింగ్ కోసం మాత్రమే కేటాయించారు. మిగతా ఐదు అంతస్థులలో రెండు సినిమా థియేటర్లు, ఆకట్టుకునే సిటీ వ్యూ, వినోదం పంచనున్నాయి. ఇక్కడ పూర్తిగా జర్మన్ టెక్నాలజీ ఆధారంగా పార్కింగ్ ప్రక్రియ ఉంటుంది. మీరు కారును ఈ నోవమ్ పార్కింగ్ కాంప్లెక్స్ లోకి తీసుకురాగానే , ఇలా మీకు రైట్ సైడ్ కనిపిస్తున్న సెల్లార్ కు వెళ్లే మార్గం ద్వారా కారును క్రిందకు తీసుకెళతారు. ఈ మార్గంలో కారు అలా వెళ్లి జస్ట్ టర్న్ అవ్వగానే అక్కడ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన స్కానర్ ఉంటుంది. ఆ స్కానర్ ద్వారా ఆటోమేటిక్ గా మీ కారు నెంబర్ , వివరాలు పూర్తిగా స్కాన్ చేయడంతోపాటు, మీరు ఏ నెంబర్ పార్కింగ్ మార్గం వద్దకు వెళ్లాలనే వివరాలతో , క్యూర్ కోడ్ కలిగిన స్లిప్ వస్తుంది. క్యూ ఆర్ కోడ్ ఉన్న స్లిప్ లో సూచించిన ఇన్ గేట్ వద్దకు వెళ్లి, అక్కడ రౌండ్ సర్కిల్ గా కనిపిస్తున్న ఈ ప్యాలస్ టేబుల్ పైన మీ కారును వదిలేసి మీరు దిగిపోవచ్చు. మీరు కారును దీనిపై ఏ సైడ్ తిరిగి ఉన్నా ఇబ్బంది లేదు, ఎందుకంటే 360డిగ్రీల కోణంలో తిరిగే ఈ ప్యాలెన్ టేబుల్ మీ కారును సరైన విధానంలో పెట్టి, ఒకే ఒక్క నిమిషంలోపు పార్కింగ్ ప్లేస్ కు తీసుకెళ్లి, పార్క్ చేసేస్తుంది. అలా ఈ అధునాతన పార్కింగ్ కాంప్లెక్స్ లో 200 వందల కార్లు, 250 బైక్ లు పార్కింగ్ చేయవచ్చు. మీకు ముందుగా పార్కింగ్ సమయంలో వచ్చిన క్యూ ఆర్ కోడ్ స్లిప్ ను అక్కడే ఉన్న కౌంటర్ వద్దకు తీసుకెళ్లి, పార్కింగ్ ఛార్జ్ పే చేస్తే, వెంటే వాళ్ల పార్కింగ్ నుండి రిలీజ్ ఇచ్చేస్తారు. అలా రిలీజ్ ఇచ్చిన వెంటనే మీకారు మీరున్న ప్రాంతానికి వచ్చేస్తుంది. అలా వచ్చిన కారును, క్యూర్ కోడ్ స్కాన్ స్లిప్ చూపించి, అవుట్ గేట్ ద్వారా బయటకు తీసుకెళ్లవచ్చు. ఈ మొత్తం ప్రొసెస్ లో కారు పార్కింగ్, కారును బయటకు తీసుకురావడంతో మానవ ప్రమేయం ఎక్కడా ఉండదు. హైదరాబాద్‌లో ఒక్క నిమిషంలో 200 అంతేకాదు 10 అంతస్థుల భవనంలో మీ కారు ఎక్కడ పార్క్ చేసారనేది మీకు ఏ మాత్రం తెలియదు. అలా పజిల్ పార్కింగ్ విధానంలో ఇక్కడ ఆటోమేటెడ్ పార్కింగ్ కొనసాగుతుంది. మహా అయితే ఓ 40 కార్లు పార్క్ చేయగలిగే ఏరియాలో మల్టీలెవిల్ విధానంలో 200 కార్లు పార్క్ చేస్తున్నారు. ఏ మాత్రం కారుకు చిన్న డ్యామేజ్ జరగకుండా ఫుల్లీ ఆటోమేటెడ్ టెక్నాలజీతో సరికొత్త అనుభూతిని ఇచ్చేలా సర్వం సిద్ధం చేసింది జర్మన్ కంపెనీ నోవమ్.

## జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తారు.. అమలు చేయరు

-మొదటిపేజీ తరువాయి

సీఎం రేవంత్ గొప్పలు చెప్పారు. దావోస్‌కు వెళ్లి ఎన్ని కోట్ల పెట్టుబడులు తెచ్చారు? దారి ఖర్చులు కూడా వచ్చినట్లు లేదు. రాష్ట్రంలో పరిపాలనకు పక్షవాతం వచ్చింది. జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తారు తప్ప.. అమలు చేయరు. యువత గురించి ప్రభుత్వం ఆలోచించాలి" అని రామచందర్‌రావు కోరారు.

## అసైన్డ్ భూములకు పట్టాలు

-మొదటిపేజీ తరువాయి

గురవుతున్నారు. వారి కోసం ప్రభుత్వం భూ భారతి చట్టం ప్రకారం పట్టాలు ఇచ్చేందుకు నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రంలో అసైన్డ్ భూములు అనేవి ప్రభుత్వం నిరుపేదలు, భూమిలేని రైతులు, కూలీలు, వితంతువులు, వికలాంగులు, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు జీవనోపాధి కోసం ఉచితంగా కేటాయించే భూములు. ఈ భూములను ఇవ్వడంలో ప్రధాన ఉద్దేశం – భూమి లేని కుటుంబాలకు వ్యవసాయ అవకాశాన్ని కల్పించడం, స్వయం సమృద్ధి దిశగా నడిపించడం. 1954 తర్వాత రాష్ట్రంలో అసైన్డ్ భూముల కేటాయింపు చట్టం అమల్లోకి వచ్చింది. ఈ భూములు కేవలం సాగు కోసం మాత్రమే వినియోగించాలి. అమ్మకం, బదిలీ లేదా రియల్ ఎస్టేట్ లావాదేవీలు పూర్తిగా నిషేధం. సాగు చేయని పక్షంలో ప్రభుత్వం తిరిగి స్వాధీనం చేసుకోవచ్చు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత భూభారతి చట్టం అమలు చేసింది. దీని ద్వారా సాగులో ఉన్న రైతులకు శాశ్వత హక్కులు ఇచ్చే ప్రక్రియ మొదలైంది. చాలా కాలంగా సాగు చేసుకుంటున్న వారికి పట్టాలు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నారు. దీని ఫలితంగా రైతులు భవిష్యత్తులో భూమి హక్కుల విషయంలో న్యాయపరమైన సమస్యలు ఎదుర్కోకుండా ఉండే అవకాశం లభించింది. ప్రభుత్వ భూములపై సాగు చేస్తున్నవారిని గుర్తించేందుకు రెవెన్యూ అధికారులు, సర్వేయర్లు , లైసెన్స్‌డ్ సర్వేయర్లు కలిసి పరిశీలన చేపడుతున్నారు. పెద్దపల్లి జిల్లాలో భూభారతి గ్రామ సభల ద్వారా 3,404 దరఖాస్తులు అందాయి. వీటిలో 662 మంది కొత్త పాసు పుస్తకాలు లేనివారు ఉండగా.. 43 మంది కాస్తులో లేనివారిగా తేలారు. 1,986 మంది భూములు మోకాపై ఉండగా.. ఆధారాలు లేని 1,445 దరఖాస్తులు గుర్తించారు. 360 మంది ఇతరుల నుండి కొనుగోలు చేసిన కేసులు బయటపడ్డాయి. ఈ వివరాలు జిల్లా కలెక్టర్ పర్యవేక్షణలోని కమిటీకి పంపిస్తారు. ఆ తర్వాత తుది పరిశీలన చేపట్టి.. అర్హులైన వారికి పట్టాలు ఇస్తారు. రాష్ట్ర వ్యాప్తంగా కూడా ఈ ప్రక్రియ కొనసాగుతోంది. ప్రభుత్వం ఆధునిక సాంకేతిక పద్ధతులతో డిజిటల్ ట్రాకింగ్, జియో మ్యాపింగ్, బయోమెట్రిక్ ధృవీకరణ ద్వారా నిజమైన లబ్ధిదారులను గుర్తించేందుకు చర్యలు తీసుకుంటోంది. పారదర్శక విధానం ద్వారా అర్హులను ఎంపిక చేసి వారికి పట్టాలు ఇవ్వడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ నిర్ణయం రైతులకు పలు విధాలుగా ఉపయోగపడనుంది. భూమికి సంబంధించిన చట్టబద్ధ పత్రాలు లభించడం వల్ల పట్టాదారు పాస్ పుస్తకాలు పొందుతారు. తద్వారా రైతులు రుణాలు పొందే అవకాశం ఉంటుంది. వారసత్వం, విక్రయం, భూమి రక్షణ వంటి అంశాల్లో ఇకపై సమస్యలు తలెత్తవు. భూమి రికార్డులు పూర్తిగా పారదర్శకంగా మారి, దళారుల జోక్యం తగ్గే అవకాశముంది.

## బీసీ రిజర్వేషన్ల బిల్లుపై గందరగోళం.. స్పందించిన రాజ్‌భవన్..

-మొదటిపేజీ తరువాయి

జారీ చేసిన మెమోతో ఈ గందరగోళం నెలకొందని వివరించారు. అయితే.. గత కొన్ని గంటలుగా.. తెలంగాణలో 42% బీసీ రిజర్వేషన్లకు లైన్ క్లియర్ అయ్యిందని.. సోషల్ మీడియాలో, ప్రముఖ టీవీ ఛానల్స్‌లో ప్రచారం అయ్యింది. పంచాయతీరాజ్, మున్సిపల్ చట్ట సవరణకు గవర్నర్ ఆమోదం తెలిపినట్లు, 50 శాతం రిజర్వేషన్ల క్యాప్ ఎత్తివేస్తూ నిర్ణయం తీసుకుంటున్నట్లు వార్తలు చక్కర్లు కొట్టాయి. ఈ మేరకు స్పందించిన రాజ్‌భవన్ అధికారులు ఇదంతా అవాస్తవమని తేల్చి చెప్పారు.

## అమ్మో..కేఎఫ్సీ నా...

**నిజామాబాద్ :** ఫ్రైడ్ చికెన్ అంటే ఇష్టపడని వారు ఎవరుంటారు. కారంగా.. క్రిస్పీగా.. ఇంకొంచెం ఘాటుగా.. వేడివేడి చికెన్ ముక్కలను లొట్టలు వేసుకుంటూ తింటూ.. అందులోకి కూల్ డ్రింక్ తాగుతూ ఆస్వాదించేవారు చాలామంది ఉంటారు. సాయంత్రం సమయంలో చల్లగా ఉన్న వాతావరణాన్ని.. ఇలాంటి వేడి ఫుడ్ తింటూ చాలామంది ఆస్వాదిస్తూ ఉంటారు. అందువల్లే కేఎఫ్ సీ రెస్టారెంట్లు సాయంత్రం సమయంలో విపరీతమైన రద్దీగా ఉంటాయి. దీనికి తోడు కేఎఫ్ సీ లో వినియోగదారులు కోరుకున్నట్టుగా చికెన్ లో వెరైటీలు లభిస్తుంటాయి.. లెగ్ పీస్, జాయింట్ వింగ్స్, చెస్ట్ పీస్ లు.. ఇలా రకరకాల వెరైటీలు అందుబాటులో ఉంటాయి. ఈ తరహా చికెన్ తినడం ఆరోగ్యానికి మంచిది కాదని వైద్యులు చెబుతున్నప్పటికీ చాలామంది వినిపించుకోరు. పైగా లొట్టలు వేసుకుంటూ తింటారు. అనేక సందర్భాలలో అనేక సందర్భాలలో కేఎఫ్ సీ లో చికెన్ ఆరోగ్యానికి మంచిది కాదని.. అందులో హానికరమైన పదార్థాలు ఉన్నాయని మీడియాలో వార్తలు వచ్చినప్పటికీ చాలామంది పట్టించుకోరు. ఎక్కడో జరిగింది కదా.. ఇక్కడైతే కాదు కదా అని సర్ది చెప్పుకుంటారు. పైగా భారీ ఆర్డర్లు పెట్టి తమ కడుపును నింపుకుంటారు. చికెన్ మాత్రమే కాదు శీతల పానీయాలు కూడా విపరీతంగా తాగుతుంటారు. అందువల్లే మనదేశంలో కేఎఫ్ సీ రెస్టారెంట్లు విపరీతంగా ఉంటాయి. సినిమా థియేటర్లు.. పెద్దపెద్ద మాల్స్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. కాలేజీలు ఉన్నచోట.. హాస్టల్స్ ఉన్నచోట కే ఎఫ్ సీ రెస్టారెంట్లకు కొదవ ఉండదు. ఓ నివేదిక ప్రకారం మనదేశంలో కే ఎఫ్ సీ ప్రతి ఏడాది వందల కోట్ల వ్యాపారం చేస్తూ ఉంటుంది. ఇంకా తన వ్యాపారాన్ని విస్తరిస్తూనే ఉంది. అయితే తాజాగా తెలంగాణ రాష్ట్రంలో కే ఎఫ్ సీ రెస్టారెంట్ కు సంబంధించి ఒక దారుణమైన నిజం వెలుగులోకి వచ్చింది. తెలంగాణ రాష్ట్రంలోని నిజామాబాద్ నగరంలో వేణు మాల్ లో ఇటీవల కొందరు చికెన్ లెగ్ పీస్ ఆర్డర్ చేశారు. అది తింటూ ఉండగా కుళ్ళిపోయిన వాసన వచ్చింది. దీంతో ఒక కస్టమర్ వచ్చి నిర్వాహకులను నిలదీశాడు. దీంతో వారు నిర్లక్ష్యంగా సమాధానం చెప్పారు. దీనికి తోడు వింగ్స్ ఆర్డర్ పెట్టిన వ్యక్తికి కూడా ఇలాంటి అనుభవం ఎదురయింది. దీంతో అతడి కూడా నిర్వాహకులపై ఆగ్రహం వ్యక్తం చేశాడు. కస్టమర్లు ఇలా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నప్పటికీ రెస్టారెంట్ నిర్వాహకులు మాత్రం నిర్లక్ష్యంగా సమాధానం చెప్పారు. పైగా వెగిలిగా నవ్వారు. ఈ వీడియో ఇప్పుడు సామాజిక మాధ్యమాలలో సంచలనం సృష్టిస్తోంది. ఈ వీడియో చూసిన తర్వాత కే ఎఫ్ సీ రెస్టారెంట్లు మాత్రమే కాదు.. బయట తినాలంటేనే భయం వేస్తోందని నెటిజన్లు వాపోతున్నారు.

## నార్నూర్ కేజీబీవీ విద్యాలయంలో పురుగుల అన్నం.. విద్యార్థుల ఆందోళన

**ఆదిలాబాద్ :** నార్నూర్ మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో విద్యార్థులకు వడ్డించిన అన్నంలో పురుగులు రావడంతో వారు ఆందోళనకు దిగారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన విద్యతో పాటు పౌష్టికాహారం అందించాలని ప్రభుత్వం కఠిన నిర్ణయాలు తీసుకుంటున్నప్పటికీ, క్షేత్ర స్థాయిలో పరిస్థితి అందుకు విరుద్ధంగా ఉంది. పాఠశాలలో వడ్డించే భోజనంలో తరచుగా పురుగులు వస్తున్నాయని విద్యార్థులు వాపోయారు. బియ్యాన్ని సరిగా శుభ్రం చేయకుండానే అన్నం వండుతున్నారని, అందుకే పురుగులు ప్లేట్ల లోకి వస్తున్నాయని వారు ఆరోపించారు. తమ సమస్యకు తక్షణమే పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. భోజనం వడ్డించిన ప్లేట్లను ఒక దగ్గర పెట్టి విద్యార్థినిలు నిరసన తెలిపారు.. విషయం తెలుసుకున్న ఉట్నూర్ సబ్ కలెక్టర్ యువరాజ్ మర్మాట్ పాఠశాలకు వెళ్లి ఉపాధ్యాయులు, విద్యార్థులతో మాట్లాడారు. భోజన నాణ్యత, ఇతర మౌలిక వలసతులపై పూర్తి వివరాలు సేకరించారు. విద్యార్థుల సంక్షేమం పట్ల నిర్లక్ష్యం వహిస్తే చట్టపర మైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు..


## సంపాదకీయం

# మొఘల్ సామ్రాజ్యంలో బీజాపూర్ విలీన నేపథ్యం

చరిత్ర పుటలను తిరగ వేస్తే సెప్టెంబర్, 12వ తేదీన అదిల్ షాహీ వంశం పతనమైన ఘటన కన్పిస్తుంది. ఔరంగజేబుతో 1686వ సంవత్సరంలో జరిగిన యుద్ధంలో బీజాపూరు రాజ్యం ఓడిపోయింది. దానితో మొఘల్ సామ్రాజ్యంలో కలిసిపోయింది. ఆదిల్షా షాహీ వంశము పతనమైంది. ఆదిల్‌షాహీ వంశము 1490 నుండి 1686 వరకు బీజాపూరు కేంద్రంగా దక్కన్ పీఠభూమి యొక్క పశ్చిమ ప్రాంతాన్ని ఏలిన షియా ముస్లిం సుల్తానుల వంశము. బీజాపూరు 1347 నుండి 1518 వరకు బహమనీ సుల్తానుల రాజధానిగా ఉంది. 15వ శతాబ్దం చివరలో ఈ సామ్రాజ్యం క్షీణించి, తుదకు 1518లో అంతరించిపోయింది. బహమనీ సుల్తానుల సామంతులుగా ఉన్న ఆదిల్ షాహీలు బహమనీ సామ్రాజ్య పతనం తరువాత స్వతంత్ర రాజులైనారు. ఆదిల్‌షాహీ వంశపు స్థాపకుడు యూసుఫ్ ఆదిల్‌షా. బీజాపూరు సుల్తాన్ 1686, సెప్టెంబరు 12న ఔరంగజేబుతో యుద్ధంలో ఓడిపోయి, మొఘల్ సామ్రాజ్యంలో కలిసిపోయింది. 1620లో రెండవ ఇబ్రహీం ఆదిల్‌షా పాలనలో బీజాపూర్ స్వతంత్ర రాజ్యంగా కాక ముందు ఈ వంశ వ్యవస్థాపకుడు యూసఫ్ ఆదిల్ షా (1490-1510), బీజాపూర్ రాజ్య విభాగానికి గవర్నర్ గా నియమింప బడ్డాడు. యూసఫ్ ను, ఆయన కొడుకు ఇస్మాయిల్ ను ఆదిల్ ఖాన్ బిరుదుతో వ్యవహరించే వారు. ఖాన్ అంటే పర్షియన్, మంగోలియన్ భాషల్లో నాయకుడు అని అర్థం. షా బిరుదు కన్నా తక్కువ స్థాయి కలిగినదే అయినా ఖాన్ అనేది రాచ మర్యాద కలిగిన బిరుదు. యూసఫ్ మనవడు ఇబ్రహిం ఆదిల్ షా 1 (1534%-%1558), తో "ఆదిల్ షా" బిరుదు సామాన్య వాడుకలోకి వచ్చింది. బీజాపూర్ సుల్తానుల సరిహద్దులు కాలానుగుణంగా మారుతూ వచ్చాయి. ఈ రాజ్య ఉత్తరపు టెల్లలు ఎప్పుడూ స్థిరంగానే ఉన్నాయి. ప్రస్తుత దక్షిణ మహారాష్ట్ర నుంచి ఉత్తర కర్ణాటక వరకూ ఈ రాజ్యం విస్తరించి ఉండేది. రాయచూరు అంతర్వేది ప్రాంతాన్ని గెలవడంతో దక్షిణం వైపు వారి విస్తరణ ప్రారంభమైంది. 1565లో తళ్ళికోట యుద్ధంలో గెలుపుతో విజయనగర సామ్రాజ్యాన్ని గెలుచుకుని ఇంకా దక్షిణానికి జరిగారు. మొహమద్ ఆదిల్ షా (1627-1657), తరువాతి దండయాత్రలతో బీజాపూర్ అధికారపు సరిహద్దు మరింత దక్షిణాన ఉన్న బెంగళూరు వరకూ వచ్చాయి. పశ్చిమాన పోర్చుగీస్ పరిపాలనలో ఉన్న గోవా, తూర్పున కుతుబ్ షాహీ వంశం పాలిస్తున్న గోల్కొండ రాజ్యం వరకూ బీజాపూర్ రాజ్యం విస్తరించి ఉండేది. బహమనీ ప్రావిన్సు రాజధాని అయిన బీజాపూర్ నే వీరు కూడా చివరి వరకూ రాజధానిగా కొనసాగించారు. ఇబ్రహీం ఆదిల్ షా × (1534-1558), అలీ ఆదిల్ షా (1558-1579) బీజాపూర్ నగరాన్ని పునర్నిర్మించారు. వీరిద్దరి పరిపాలనా కాలంలో నగరానికి ప్రహారీ, కాంగ్రిగేషన్ మసీదు, రాజభవనాలు, ప్రధాన నీటి సరఫరా మౌలిక సదుపాయాల నిర్మాణాలు చేపట్టారు. వారి వారసులు అయిన ఇబ్రహం ఆదిల్ షా (1580-1627), ఆదిల్ షా (1627-1657), అలీ ఆదిల్ షా (1657-1672) లు బీజాపూర్ ను సుందరమైన రాజభవనాలు, మసీదులు, సమాధులు, ఇతర కట్టడాలతో మరింత అలంకరించారు. దక్కన్ సుల్తనేట్, ఇండో - ఇస్లామిక్ నిర్మాణ శైలికి అత్యుత్తమ ఉదాహరణాలలో ఒకటిగా నిలిచింది బీజాపూర్ నగరం. బహమనీ సామ్రాజ్యం పతనం కావడంతో బీజాపూర్ లో అస్థిరత నెలకొంది. విజయనగర సామ్రాజ్యం, ఇతర దక్కన్ సుల్తానేట్‌లతో నిరంతర యుద్ధాల కారణంగా రాజ్యంలో అభివృద్ధి క్షీణించింది. దక్కన్ సుల్తానేట్ మిత్ర రాజ్యాలన్నీ కూటమిగా కలసి 1565లో తళ్ళికోటలో విజయనగర రాజుల్ని ఓడించి, సామ్రాజ్యాన్ని గెలుచుకున్నారు. బీజాపూర్ ఎన్నో ప్రయత్నాల తరువాత ఆఖరుకి పొరుగు సుల్తా నేట్ అయిన బీదర్‌ను 1619లో గెలుచుకున్నారు. పోర్చుగీస్ సామ్రాజ్యం గోవాలోని ఆదిల్ షాహికు చెందిన రేవు పట్టణంపై తీవ్ర ఒత్తిడి కొనసాగించే వారు. ఈ రేవుపై పోర్చుగీస్ వారు పెత్తనం చెలాయించేవారు. ఆఖరుకు ఇబ్రహిం పరిపాలనా కాలంలో ఆ రేవు పట్టణాన్ని పోర్చుగీస్ వారు గెలుచు కున్నారు. ఛత్రపతి శివాజీ తిరుగుబాటుతో కొంత ఇబ్బంది ఎదుర్కున్నా, కొన్నాళ్ళు బీజాపూర్ రాజ్యం స్థిరంగానే కొనసాగింది. శివాజి తండ్రి షాజీ బోన్స్ లే ఆదిల్ షా పాలనలో మరాఠా ప్రాంతానికి ప్రధాన సేనాధిపతిగా పనిచేశాడు. తరువాతి కాలంలో శివాజీ మరాఠా ప్రాంతాన్ని గెలుచుకుని స్వతంత్ర మరాఠా సామ్రాజ్యాన్ని స్థాపించాడు. బ్రిటీష్ సామ్రాజ్యానికి ముందు మరాఠా సామ్రాజ్యం భారతదేశం లోని అతిపెద్ద సామ్రాజ్యంగా నిలిచింది. 16వ శతాబ్దం చివరి భాగంలో బీజాపూర్ సామ్రాజ్యానికి మొఘల్ సామ్రాజ్యం దక్కన్ ప్రాంతంలో విస్తరణ ప్రారంభం వల్ల అతిపెద్ద ముప్పు మొదలైంది. శివాజీ తిరుగు బాటుతో బలహీనపడిన బీజాపూర్ సామ్రాజ్యంపై మొఘల్ రాజులు సులువుగా అదుపు సంపాదించ గలిగారు. ఆదిల్ షాహీ సామ్రాజ్యంపై వివిధ ఒప్పందాలు విధించడం ద్వారా మొఘలులు బీజాపూర్ లో విదేశీ పరిపాలన చేయడం ప్రారంభించారు. కొన్ని దశల అనంతరం 1636లో బీజాపూర్ రాజ్యం అధికారికంగా మొఘలుల అధీనంలోకి పాక్షికంగా వెళ్ళిపోయింది. 1686లో బీజాపూర్ రాజ్యాన్ని ఆక్రమించు కోవడానికి ముందు నుంచీ ఆదిల్ షాహీల ఖజానాను ఖాళీ చేస్తూ వచ్చారు మొఘలులు. వాస్తవానికి 13వ శతాబ్దం ఆఖరి కాలంలో జిల్లాభూభాగం ఖిల్జీ సుల్తానేట్, ఢిల్లీ సుల్తానేట్ లోకి చేర్చబడింది. 1347లో జిల్లా భూభాగాన్ని గుల్బర్గాకు చెందిన బహ్మనీ సుల్తానులు ఆక్రమించు కున్నారు. ఈ సమయంలో విజయపూర్ బీజపూర్ అని పిలువబడింది. 1518లో బహ్మనీ సుల్తానేట్ ఐదు రాజాస్థానాలుగా (దక్కన్ సుల్తానేట్‌గా) విభజించబడింది. వీటిలో ఒకటి ఆదిల్షాహీ రాజ్యంగా (1490-1686) పాలించ బడింది. స్వతంత్ర బీజపూర్ సామ్రాజ్య స్థాపన చేసిన యూసఫ్ ఆదిల్ షా కాలంలో బీజపూర్ ఉన్నత స్థితికి చేరింది. 1686 నాటికి మొగల్ చక్రవర్తులు బీజపూర్‌ను ఆక్రమించుకున్న తరువాత ఆదిల్షా పాలన ముగింపుకు చేరింది. 1724లో హైదరాబాదు నిజాం స్వాతంత్ర్యం ప్రకటించుకుని దక్కన్‌లో నిజాం సామ్రాజ్య స్థాపన చేసాడు. తరువాత నిజాం బీజపూర్‌ను తనరాజ్యంలో విలీనం చేసుకున్నాడు. 1760లో మరాఠీల ద్వారా నిజాంను ఓటమితో తరువాత బీజపూరును నిజాం మరాఠీల వశంచేసాడు. 1818 నాటికి పేష్వా మూడవ బ్రిటిష్ - మరాఠీ యుద్ధంలో బ్రిటిష్ చేతిలో ఓడించ బడ్డాడు. తరువాత బీజపూర్ బ్రిటిష్ సామ్రాజ్యంలో భాగం అయింది.

# సంస్కరణలకు ఆద్యుడు

కవిత్వంలో ప్రగతి శీలమైన, సంస్కరణాత్మకమైన ఆదర్శాన్ని వ్యక్తీకరించిన కవి సుబ్రహ్మణ్య భారతి. ఆధునిక తమిళ సాహిత్యానికి ఆయనను మార్గదర్శకునిగా భావిస్తారు. ప్రాచీన, సమకాలీన అంశాల మేలు కలయికగా నిలిచే కవిత్వ శైలి ఆయన సొంతం. ఆధునిక తమిళ సాహిత్యంలో ఆయన ఆలోచన, ఊహ, పద్యంలోని పటుత్వం కొత్తపుంతలు తొక్కాయి. వేలాది కవితలు... భారత జాతీయ గీతాలు, ప్రణయ గీతాలు, బాలల కవితలు, ప్రకృతి గీతాలు, తమిళ భాష గొప్పతనాన్ని ఉగ్గడించే కవితలు, భారత స్వాతంత్ర్య పోరాట ప్రముఖులైన తిలక్, గాంధీ, లజపతిరాయ్ వంటివారిని ప్రస్తుతించే కవితలు వంటి విస్తారమైన, విభిన్నమైన అంశాలను స్వీకరించి అద్భుతమైన రీతిలో రాశారు. శక్తి, కాళి, వినాయకుడు, సుబ్రహ్మణ్యుడు, శివుడు, కృష్ణుడు వంటి వారినే కాక ఇతర మతదేవతలైన అల్లా, ఏసు వంటివారిని కూడా ప్రస్తుతించారు. జాతీయ, సంస్కరణ నాయకులైన అరబిందో, బాలగంగాధర తిలక్, స్వామి వివేకానంద వంటివారి ప్రసంగాలను అనువదించారు. చిన్నస్వామి సుబ్రహ్మణ్య భారతి' (1882 డిసెంబరు 11 - 1921 సెప్టెంబరు 12) తమిళ రచయిత, కవి, పత్రికా సంపాదకుడు, స్వాతంత్ర్య సమర యోధుడు, సంఘ సంస్కర్త. ఆధునిక తమిళ కవిత్వానికి మార్గదర్శిగానూ, "మహాకవి భారతి"గానూ సుప్రసిద్ధుడు, తమిళ సాహిత్య ప్రముఖుల్లో అత్యున్నత వ్యక్తిగా పేరొందారు. ఆయన అసంఖ్యాక రచనలు భారత స్వాతంత్ర ఉద్యమ కాలంలో దేశభక్తి, జాతీయత వంటి భావాలను వెలుగొందేలా చేశాయి. భారతి చిన్నసామి సుబ్రహ్మణ్య అయ్యర్, లక్ష్మీ అమ్మాళ్ దంపతులకు సుబ్బయ్యగా 11 డిసెంబర్ 1882 లో డిసెంబర్ 11న ఎట్టయపురం గ్రామంలో జన్మించారు. తిరునల్వేలిలోని ఎం.డి.టి. హిందూ కళాశాల అన్న స్థానిక ఉన్నత పాఠశాలలో విద్యాభ్యాసం చేశారు. యుక్త వయసు నుంచి సంగీతం అభ్యసించడం, 11వ యేటనే కవితలల్లడం నేర్చారు. విద్యలకు అధిదేవత అయిన సరస్వతీ దేవి పేరిట "భారతి" అన్న బిరుదాన్ని ఆ సమయంలోనే ఆయన పొందారు. విశేషమైన పట్టుదల,



కృషితో ఆయన 32 భాషలు (29 భారతీయ భాషలు, 3 విదేశీ భాషలు) నేర్చుకున్నారు. స్త్రీలు రాజకీయాల్లో భాగస్వాములు కావాలని ప్రబోధిస్తూ, ఉద్యమించిన వారిలో తొట్టతొలి సంస్కర్తగా భారతిని భావిస్తారు. భారతి స్త్రీల హక్కుల గురించి, వారి విద్య గురించి విస్తృత స్థాయిలో ఆలోచించారు. స్త్రీ పురుషులు ఇద్దరూ సమానులేనని భావిస్తే ప్రపంచం వైజ్ఞానికంగా, మేధాపరంగా సమున్నతంగా విలసిల్లుతుందని భారతి భావించారు. స్త్రీల హక్కులకు భంగం కలిగించేలా మాట్లాడిన శాస్త్రాలను, ఆచారాలను ఆయన ఖండించారు. ఆయన భావాల్లో చాలావరకూ ఆధునిక కాలానికి కూడా సమకాలీనంగా నిలవడం విశేషం. హిందూ సమాజంలోని కుల వ్యవస్థకు కూడా భారతి వ్యతిరేకంగా పోరాడారు. సంప్రదాయ బ్రాహ్మణ కుటుంబంలో జన్మించినా తన కుల గుర్తింపును విడిచి పెట్టేశారు. జీవించే ప్రతి జీవం సమానమేనని భావించారు. దీన్ని చూపించేందుకు ఒక యువ దళితునికి ఉపనయనం చేసి బ్రాహ్మణుని చేశారు. అప్పట్లో తర్వాతి తరాల వారి మనస్సులోకి పెద్దలు విభజన బీజాలు నాటడాన్ని వెక్కిరించారు. వేదాలను, గీతను బోధించేప్పుడు తమ స్వంత ఆలోచనలు దానిలో చేర్చి కువ్యాఖ్యానాలు చేయడాన్ని బహిరంగంగా ఖండించారు. దళితులను హిందూ ప్రధాన స్రవంతిలోకి తీసుకు రావడానికి ఆయన గట్టిగా మద్దతిచ్చారు. తమిళనాట సుబ్రహ్మణ్య భారతి భావాత్మక విప్లవాన్ని సాధించారు. సంస్కరణ, దేశభక్తి, జాతీయ వాదం, తమిళ భాష ఔన్నత్యం వంటి అంశాల్లో ఆయన కవితలు తమిళులను తీవ్రంగా ప్రభావితం చేశాయి. సామాన్యమైన ప్రజలు ఆయన కవితలను కంఠస్థం చేసి సందర్భానుసారం ప్రస్తావించే స్థాయికి వచ్చాయి. కోట్లాదిమంది ప్రజలు ఆయన రాసిన కవితల పంక్తులను ప్రస్తావించడం విశేషం. ప్రేమ, భక్తి, కరుణ, శాంతి, యుద్ధం వంటి సార్వజనీనమైన అంశాల్లోనూ భారతి గీతాలు సందర్భానుసారంగా ప్రజల నాలుకలపై నర్తించాయి. భారత ప్రభుత్వం, మానవ వనరుల అభివృద్ధి శాఖతో కలిసి 1987లో అత్యున్నత జాతీయ స్థాయి సుబ్రహ్మణ్య భారతి పురస్కారాన్ని నెలకొల్పి ప్రతి సంవత్సరం హిందూ సాహిత్యంపై అత్యున్నత స్థాయి రచనలు చేసిన రచయితలను సత్కరిస్తోంది. భారతీయార్ విశ్వవిద్యాలయాన్ని ఆయన పేరిట 1982లో కోయంబత్తూరులో నెలకొల్పారు. మెరీనా బీచ్ వద్ద, భారత పార్లమెంటు భవనం వద్ద భారతీయార్ విగ్రహాన్ని నెల కొల్పారు. కోయంబత్తూరు లోని భారతీయార్ రోడ్డు, న్యూఢిల్లీ లోని సుబ్రమణియం భారతి మార్గ్, ఇలా ఎన్నో రోడ్లుకు ఆయన పేరు పెట్టారు. కర్ణాటక సంగీత రంగంలో తరచుగా వినవచ్చే కృతుల్లో సుబ్రహ్మణ్య భారతి కీర్తనలు ఉన్నాయి. ఆయన రచించిన పలు కీర్తనలను పలువురు కర్ణాటక సంగీత విద్వాంసులు కచేరీల్లోనూ, రికార్డుల్లోనూ గానం చేశారు. 1921 సెప్టెంబరు 12లో అర్ధరాత్రి ఆయన మరణించారు.

# ప్రోత్సాహమే మనోధైర్యానికి మూలాధారం

సెప్టెంబర్ 12న జాతీయ ప్రోత్సాహక దినోత్సవం జరుపుకో వడం వెనుక ఒక లోతైన మానవీయ భావజాలం దాగి ఉంది. మనిషి జీవనంలో విజయాలు, పరాజయాలు, ఆనందం, దుఃఖం, ఆశలు, నిరాశలు పరంపరగా ఎదురవుతుంటాయి. కానీ ఈ విభిన్న అనుభవాల మధ్య నిలబెట్టేది మనోధైర్యం. ఆ మనోధైర్యాన్ని నిలబెట్టే శక్తి ప్రోత్సాహమే. ఒక మనిషి మాట మరొక మనిషికి ప్రాణాధార మవుతుందని చెప్పడానికి ఇది అత్యుత్తమ ఉదాహరణ. జాతీయ ప్రోత్సాహక దినోత్సవం మొదట అమెరికాలో 2007లో ఆవిర్భవించింది. "ప్రతి మనిషి సామర్థ్యం అపారమైందే కాని దాన్ని వెలికితీయడానికి ప్రేరణ కావాలి" అన్న ఆలోచనతో ఈ రోజు ఏర్పాటైంది. ఆలోచన ఒక దేశానికి పరిమితం కాకుండా ప్రపంచ వ్యాప్తంగా వ్యాపించింది. అప్పటి నుంచి ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 12న ఈ దినాన్ని గుర్తుచేసుకుంటూ సానుకూల ఆలోచనలు పంచుకుంటున్నారు. ప్రోత్సాహం ఎందుకు అవసరమంటే, అది కేవలం ఒక శబ్దం కాదు, ఒక శక్తి. ఒక చిన్నపిల్ల తొలిసారి నడక మొదలు పెట్టినప్పుడు తల్లి చెప్పే "నీకు వస్తుంది" అన్న మాటే బలాన్నిస్తుంది. విద్యార్థి పరీక్షల భారం ఎదుర్కొన్నప్పుడు గురువు చెప్పే "నువ్వు చేయగలవు" అన్న మాటే ధైర్యాన్నిస్తుంది. క్రీడాకారుడు ఓటమి తర్వాత నిరుత్సాహానికి లోనైనప్పుడు స్నేహితుడు చెప్పే "తర్వాతి సారి నీ విజయం ఖాయం" అన్న మాటే అతనిని తిరిగి లేస్తుంది. ఈ మాటల్లో దాగి ఉన్న ప్రేరణ తోనే మనిషి అసాధ్యాన్ని సాధ్యం చేస్తాడు. సమాజంలో ప్రోత్సాహం ఒక బంధాన్ని పెంచుతుంది. మనం ఇతరులను అభినందించినప్పుడు, ప్రోత్సహించినప్పుడు వారితో ఉన్న బంధం మరింత దృఢమవుతుంది. ఉద్యోగ స్థలంలో సహోద్యోగికి ఒక ప్రశంస, కుటుంబంలో బిడ్డకు ఒక అభినందన, స్నేహితునికి ఒక ధైర్య వాక్యం – ఇవన్నీ కలిసి ఒక సానుకూల వాతావరణాన్ని సృష్టిస్తాయి. పరిశోధనల ప్రకారం ఉద్యోగ ప్రదేశాల్లో ప్రోత్సాహక వాతావరణం ఉంటే ఉత్పాదకత 30 శాతం పెరుగుతుందని, విద్యార్థులు 40 శాతం ఎక్కువగా ఆత్మ విశ్వాసంతో ముందుకు వెళ్తారని నిర్ధారించబడింది. ఇది గణాంకాల రూపంలో ప్రోత్సాహం యొక్క శక్తిని స్పష్టంగా చూపిస్తుంది. ఈ రోజు పాటించాల్సిన విధానం చాలా సులభం. కుటుంబ సభ్యులను ప్రోత్సహించాలి, సహోద్యోగులకు ధైర్యం చెప్పాలి, వెనుకబడిన వారికి సానుకూల మద్దతు అందించాలి. ఒక చిన్న సహాయం కూడా ఒక పెద్ద ప్రోత్సాహ మవుతుంది. ఉదాహరణకు, చదువులో ఇబ్బంది పడుతున్న విద్యార్థికి సహాయం చేయడం, బిజీగా ఉన్న స్నేహితుని పనిలో తోడ్పడడం, ఒక వృద్ధునికి ధైర్యం చెప్పడం వంటి చిన్న చర్యలు గొప్ప ఫలితాలు ఇస్తాయి. మన భారతీయ సంస్కృతిలో ప్రోత్సాహం ప్రత్యేక స్థానం కలిగి ఉంది. వేదాల్లో "మంచి మాట వంద యజ్ఞాల కంటే శ్రేష్ఠం" అని చెప్పబడింది. కవి గురజాడ అప్పారావు "దేశమంటే మట్టి కాదు, మనుషుల సమూహం" అన్నప్పుడు కూడా పరస్పర ప్రోత్సాహమే ఒక సమాజాన్ని నిర్మిస్తుందని సూచించారు. తాళ్ళపాక అన్నమయ్య, త్యాగరాజు కీర్తనల్లోనూ భక్తిని ప్రేరేపించే ఉత్సాహ వాక్యాలే ప్రధానంగా కనిపిస్తాయి. ప్రోత్సాహం ఇవ్వడం మన కర్తవ్యం మాత్రమే కాదు, మన సంస్కృతి కూడా. ఈ రోజు మనకు గుర్తుచేస్తున్నది - ప్రోత్సాహం ఒక వ్యక్తి మాత్రమే కాదు, ఒక సమాజాన్నీ మార్చగలదు. ఒక చిన్న వాక్యం, ఒక ఆశాజనకమైన దృష్టి, ఒక మధురమైన అభినందన –ఇవన్నీ కలిసి నిస్సహాయుడిని స్ఫూర్తివంతుడిగా మార్చగలవు. జాతీయ ప్రోత్సాహక దినోత్సవాన్ని కేవలం ఒక రోజుకు పరిమితం చేయకుండా ప్రతీ రోజూ మనం ఆచరించాలి. మన కుటుంబం, మన స్నేహితులు, మన సహచరులు మాత్రమే కాదు, మన పరిచయం లేని వ్యక్తికైనా ఒక చిరునవ్వు, ఒక సానుకూల మాట ఇవ్వగలిగితే అదే నిజమైన ప్రోత్సాహం అవుతుంది. ప్రోత్సాహం ఇస్తే ప్రేరణ కలుగుతుంది, ప్రేరణతో ఆత్మవిశ్వాసం పెరుగుతుంది, ఆత్మవిశ్వాసం విజయానికి దారితీస్తుంది. ఈ శాశ్వత సత్యాన్నే సెప్టెంబర్ 12 జాతీయ ప్రోత్సాహక దినోత్సవం మనకు గుర్తుచేస్తుంది.

# తెలంగాణ ఉద్యమకారుల కల నెరవేరదా?

తెలంగాణ ఉద్యమాన్ని తన జీవితం నిండా మోసిన యోధుడు విలియం. 2025, సెప్టెంబర్ 7న ఆయన మృతి చెందడంతో, తెలంగాణ ఉద్యమ గాథలో ఓ బడుగు శబ్దం మౌనంగా మిగిలిపోయింది. ఈ రాష్ట్రం కోసం పోరాడిన వారు ఎందరో ఉన్నా, వెన్నెముకలాగా నిలిచిన వీరుల త్యాగానికి న్యాయం జరగకపోవడమే బాధాకరం. తెలంగాణ రాష్ట్రం కోసం ఎంతో మంది ఉద్యమకారులు తమ వ్యక్తిగత జీవితాన్ని విస్మరించి, నిరంతరం పోరాటాలకే అంకితమై, తెలంగాణ సాధించుకున్నా, ఈ రోజు దీన స్థితిలో కాలం గడుపుతున్నారు. నిస్సహాయంగా మిగిలిపోయి కాలం చెల్లిస్తున్నారు. అందులో విలియం ఒక ఉదాహరణ. విలియం కేవలం తెలంగాణ ఉద్యమ యోధుడే కాదు. 1962లో గోవా విమోచన పోరాటంలో పాల్గొని జైలులో ఉన్న చరిత్ర కలిగిన వ్యక్తి. రామ్ మనోహర్ లోహియా సోషలిస్టు సిద్ధాంతాలకు నిబద్ధుడుగా, శ్రమజీవుల హక్కుల కోసం పోరాడిన యోధుడు. 1969 తెలంగాణ తొలిదశ ఉద్యమంలో, అప్పటి నాయకులైన కేశవ్ రావు, మదన్ మోహన్, ప్రతాప్ కిషోర్, బద్రి విశాల్, ఆరీఫుద్దీన్, పీజే సూరి, చిరంజీవి లాంటి వారితో కలిసి పనిచేసిన నాయకుడు. గుణ పార్క్‌లో అమరవీరుల స్మారక స్తూపం కట్టినప్పుడు అమరవీరులకు చెందిన పుస్తకాలను, బట్టలను సేకరించి, వారి జ్ఞాపకార్థంగా అందులో పొందుపరిచాడని ఉద్యమకారులు చెప్పుకుంటున్నారు. మలిదశ ఉద్యమంలో, తను నివాసముండే అల్వాల్ నే ఉద్యమ కేంద్రంగా మార్చి, 1136 రోజుల రిలే దీక్షలు నిర్వహించిన నిరంతర స్ఫూర్తి. అందులో 200 రోజులకు పైగా స్వయంగా నిరాహార దీక్షలో పాల్గొనడం ఉద్యమం పట్ల ఆయనలో ఉన్న నిజమైన నిబద్ధతకు నిదర్శనం. ఆయనను మొదటిసారి కలిసిన సందర్భం, నాకు ఎప్పటికీ గుర్తుండిపోతుంది. నా దర్శకత్వంలో రూపొందిన ఫీచర్ ఫిల్మ్ "ఇంకెన్నాళ్లు- వాయిస్ ఆఫ్ తెలంగాణ" ప్రివ్యూ ప్రదర్శనకు ఆయన రావడం, ఆయనను ఆహ్వానించినవారు ప్రముఖ ఉద్యమ నాయకుడు ప్రొఫెసర్ కేశవరావు జాదవ్ గారు. ఆ సినిమాలో చూపించిన




మూడు తరాల, వివిధ పోరాటాలను (తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం, 1969 ఉద్యమం, నక్సల్ ఉద్యమం, మలిదశ తెలంగాణ ఉద్యమం) ఒక కుటుంబ చిత్రంగా మలిచిన విధానం, భావోద్వేగాలను, ఉన్నదున్నట్లు సహజ సిద్ధంగా చిత్రీకరించిన తీరుని మెచ్చుకొని ప్రోత్సహించారు. ఆ సినిమాలో ఉన్న ఒక ప్రధాన పాత్ర "బుచ్చి రాములు" ఆ పేరుతోనే నన్ను సంబోధించారు. వారు అల్వాల్‌లో నిర్వహించిన నిరాహార దీక్షకు సంఘీభావంగా 588వ రోజున, నేను పాల్గొని సెప్టెంబర్ 30న జరగబోయే తెలంగాణ మార్చ్‌లో పాల్గొనాలని ఆ వేదికపై నుండి పిలుపునిచ్చాను. అవన్నీ మరవలేని మహత్తర గడియలు. ఆ సందర్భంలో జరిగిన పరిచయం, తరువాత మేం కలిసి అనేక ఉద్యమ సమావేశాల్లో పాల్గొనడం. వయసులో తేడా ఉన్నా, ఉద్యమం పట్ల ఉన్న మమకారం మమ్మల్ని ఒకే తరానికి చెందినవారిలా చేసిందన్నది నా అనుభూతి. తెలంగాణ వచ్చి పదకొండు సంవత్సరాలు గడిచినా, ఉద్యమ యోధులకు ఇచ్చిన హామీల్లో ఒక్కటి పూర్తి స్థాయిలో అమలు కాలేదు. 250 గజాల స్థలం లేదు. ఉద్యోగ హామీలు.. ఊహల్లోనే ఉంటున్నాయి. పింఛన్, వైద్యం, గౌరవ గుర్తింపు. మాటలకే పరిమితం. ఉద్యమంలో మృతి చెందిన కుటుంబాలకు కనీస ఆదరణ లేదు. ఈ విఫల హామీలే అప్పటి ఇప్పటి తెలంగాణ పాలకులపై ప్రజల అసంతృప్తికి ప్రధాన కారణం అవుతున్నాయి. విలియంని పోలిన ఉద్యమ వీరులు గుమ్మాల కొద్దీ మౌనంగా మరణిస్తున్నారు. వారు బ్రతికి ఉండగానే తెలంగాణ రాష్ట్ర సాధన ఫలాలను అనుభవించి పోతే సంతృప్తిగా ఉంటుంది. తెలంగాణ ప్రభుత్వానికి ఇప్పటికైనా మెలుకువ రావాలి. వీరిని గుర్తించడం అనేది ఉపకారం కాదు. అదొక చారిత్రక బాధ్యత. ఎన్నికల ముందు మీరే కదా వాగ్దానం చేసింది! వీలైనంత త్వరగా ఉద్యమకారులకు కింది మౌలిక హక్కులు, సహాయాలు ఇవ్వాలి. నివాస స్థలం, ఉద్యోగ ప్రాధాన్యత, ఉచిత వైద్య సహాయం, ఉద్యమ గుర్తింపు పత్రం, గౌరవ వేతనం. ఉద్యమం గురించి బహిరంగంగా ఆవిష్కరించేందుకు జ్ఞాపక స్మారకాలు, ఉద్యమ కేంద్రాల అభివృద్ధి చేయాలి. విలియం జీవితం... ఉద్యమం గురించి మా త్రమే కాదు, మన రాజ్యాంగం, మన సమాజం ఎంతగా శ్రమజీవుల కోసం పని చేయాలన్న సందేశాన్ని చెప్పేది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినా, ఉద్యమ స్ఫూర్తి నిలిచేది ఇలాంటి యోధుల వల్లే. వారిని మరచిపోతే, అది చరిత్రను ద్రోహం చేసి నట్లే. వారికి న్యాయం జరిగితే మాత్రమే, తెలంగాణ అనే కల నిజమౌతుంది.

# విద్యారంగ అభివృద్ధికి సంపూర్ణ కృషి

**– రాష్ట్ర ఐటి, పరిశ్రమలు శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు**

**– మంథని మున్సిపాలిటీలో విస్తృతంగా పర్యటించిన మంత్రి శ్రీధర్ బాబు**





**అగ్నిధార న్యూస్ మంథని :** మంథని ప్రాంతంలో విద్యారంగ అభివృద్ధికి సంపూర్ణ కృషి చేస్తామని రాష్ట్ర ఐ.టి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కోరారు.గురువారం మంథని ప్రాంతంలో రాష్ట్ర మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు,జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షతో కలిసి మంథని మున్సిపాలిటీలో విస్తృతంగా పర్యటించారు.మంథని మున్సిపాలి టీలో 80 లక్షల రూపాయలతో నిర్మించనున్న నూతన ట్రాన్స్ ఫార్మర్ రిపేర్ సెంటర్ కు మంత్రి శంకుస్థాపన చేశారు. పట్టణంలో ఎంపిపిఎస్ బాలికల పాఠశాల లో టీచ్ ఫర్ చేంజ్ (మంచులక్ష్మి ఫౌండేషన్)ఆధ్వర్యంలో డిజిటల్ తరగతులను ప్రారంభించారు.

**ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ..**

పేదలకు నాణ్యమైన విద్య అందాలని స్వచ్ఛంద సంస్థ టీచ్ ఫర్ చేంజ్ ద్వారా సేవలు అందిస్తున్న మంచు లక్ష్మి, ఇతర ప్రతినిధులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.విద్య, వైద్య రంగాలలో స్పష్టమైన మార్పు తీసుకుని రావాలని ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. మంథని నియోజకవర్గ పరిధిలో 6 ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ క్లాస్ రూమ్స్ ఏర్పాటుకు ముందుకు వచ్చిన టీచ్ ఫర్ చేంజ్ సంస్థకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.డిజిటల్ క్లాస్ రూమ్స్ ఏర్పాటుతో పాటు పిల్లల వ్యక్తిగత అభివృద్ధికి తోడ్పాటు అందించడంలో టీచ్ ఫర్ చేంజ్ కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు.సమాజంలో మంచి జరగాలని నిస్వార్థంగా కృషి చేస్తున్న మంచు లక్ష్మికి అభినందనలు తెలిపారు.విద్యా రంగంలో అభివృద్ధి కోసం ప్రభుత్వంతో పాటు స్వచ్ఛంద సంస్థలు తమ సహకారం అందించడం సంతోషకరమని అన్నా రు. విద్యతో విజ్ఞానం వస్తుందని, బాగా చదువుకున్న తర్వాత నాయకులుగా ఎదగడానికి ఆస్కారం ఉంటుందని అన్నారు.మంథని నియోజక వర్గం పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తామని అన్నారు.

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ...**

ప్రభుత్వ పాఠశాలలో డిజిటల్ తరగతులు ఏర్పటు చేస్తూ పిల్లలకు మెరుగైన బోధన అందించేందుకు సహకారం అందిస్తున్న టీచ్ ఫర్ చేంజ్ సంస్థ స్థాపకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లోని ఉపాధ్యాయులు డిజిటల్ తరగతులను, మూడు సంవత్సరాల వరకు టీచ్ ఫర్ చేంజ్ సంస్థ అందించే కరి కులం ను సద్వినియోగం చేసుకుంటూ పిల్లల్లో మంచి మార్పు తీసుకుని రావాలని అన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేస్తుందని, అవసరమైన పాఠశాలల్లో ప్రహరీ గోడ, అదనపు తరగతులు, టాయిలెట్స్ అవసరమైన మరమ్మత్తు పనులు చేపట్టామని అన్నారు.

**టీచ్ ఫర్ చేంజ్ సంస్థ ప్రతినిధులు ప్రముఖ నటులు మంచు లక్ష్మి మాట్లాడుతూ...**

మంథని లో 6 తరగతి గదులను డిజిటలైజ్ చేయడం జరిగిందని, ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో మొత్తం మా సంస్థ ద్వారా 51 తరగతి గదులలో డిజిటల్ సౌకర్యాలు కల్పించామని అన్నారు.తమ కుటుంబ నేపథ్యం విద్య రంగం నుంచి వచ్చిందని, తమ తాత హెడ్ మాస్టర్ గా పని చేసేవారని తెలిపారు.మంచి నాణ్యమైన విద్య ప్రతి ఒక్కరికి అందాలనే లక్ష్యంతో టీచ్ ఫర్ చేంజ్ సంస్థ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. పిల్లలు మంచి నాయకత్వ లక్షణాలు, జీవితంలో ఒక మంచి లక్ష్యం కలిగి ఉండాలని అన్నారు. పిల్లలు అందరూ డాక్టర్లు, ఇంజనీర్, కలెక్టర్ వంటి పెద్ద స్థాయికి చేరుకోవాలని అన్నారు.మా సంస్థ సహకారంతో ఇక్కడి పాఠశాలల్లో మంచి మార్పులు వస్తే మరిన్ని పాఠశాలల్లో సదుపాయాల కల్పనకు ముందుకు వస్తామని అన్నారు.

**205 లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు : మంత్రి చేతుల మీదుగా పంపిణీ :**

అనంతరం మంత్రి తన క్యాంపు కార్యాలయంలో విద్యార్థులకు పుస్తకాలు, బ్యాగ్స్ , మంథని రామగిరి కమాన్ పూర్ మండలంలో ఎంపికైన 205 లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను మంత్రి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఇందిరమ్మ లబ్ధిదారులు త్వరగా ఇంటి నిర్మాణ పనులు ప్రారంభించుకోవాలని, ప్రతి సోమవారం లబ్ధిదారులకు ఇంటి నిర్మాణ పురోగతి ఆధారంగా నిధులు జమ చేయడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ నన్నయ గౌడ్, జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, మంథని మార్కెటింగ్ కమిటీ చైర్మన్ వెంకన్న,ఆర్.డి.ఓ. సురేష్, సహకార సంఘ అధ్యక్షులు శ్రీనివాస్, తహసిల్దార్, ఎంపిడిఓ, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత తేనెటీగల పెంపకం శిక్షణను సద్వినియోగం చేసుకోండి

**– ఆర్.జి–3, జీఎం**




**అగ్నిధార న్యూస్ రామగిరి :** సింగరేణి రామగుండం–3 ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత తేనెటీగల పెంపకం శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని రామగుండం–3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు అన్నారు.సింగరేణి సంస్థ కార్పొరేట్ సామాజిక బాధ్యత (సిఎస్ఆర్) క్రింద ప్రభావిత, పరిసర ప్రాంతాల మహిళలకు తేనెటీగల పెంపకం పై శిక్షణ తరగతులను గురువారం స్థానిక సిఎస్ సిఒఎ క్లబ్ నందు ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రామగుండం–3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర రావు హాజరై శిక్షణ తరగతులను ప్రారంభించారు.సింగరేణి సామాజిక బాధ్యత (సిఎస్ఆర్) క్రింద తేనెటీగల పెంపకం పై మనబ్ కళ్యాణ్ వెల్ఫేర్, అగర్తల, వెస్ట్ త్రిపుర రాష్ట్రం వారి ద్వారా ఏడు రోజులు ఉచిత శిక్షణతో పాటు సంబంధిత పరికరాలను అందించడం జరుగుతుంది. ఇందులో పన్నూరు, రత్నాపూర్, కల్వచర్ల, బేగంపేట్, నవాబ్ పేట్, నాగేపల్లి, ఆదివారం పేట, లద్నాపూర్ గ్రామాలకు చెందిన సుమారు 100 మంది మహిళలకు శిక్షణ ఇవ్వడం జరుగుతుంది.ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ... సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరామ్ ఆదేశాల మేరకు, సింగరేణి యాజమాన్యం సిఎస్ఆర్ లో భాగంగా కల్పిస్తున్న ఈ ఉచిత తేనెటీగల పెంపకం ఆసక్తితో హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకొని మహిళలు స్వయం ఉపాధి పొందాలని, శిక్షణ అనంతరం తేనెటీగల పెంపకం కు సంబంధించిన పరికరాలను ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా రూరల్ డెవలప్మెంట్ ఆఫీసర్ కలందిని, గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు ఎం.రామచంద్రారెడ్డి, బెల్లం శ్రీనివాస్, అధికారుల సంఘం అధ్యక్షులు సిహెచ్. వెంకటరమణ, ఎస్వోటుజిఎం ఎం.రామ్మోహన్, పర్సనల్ విభాగాధిపతి బి. సుదర్శనం, శిక్షకుడు అమన్ తో పాటు డిఆర్డిఒ కార్యాలయ సిబ్బంది, మహిళలు పాల్గొన్నారు.

# 13న జాతీయ లోక్ అదాలత్

**కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలి.**

**లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం జరుగుతుంది.**

**రాజీ పడితే ఇద్దరు గెలిచినట్లే..**

**రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఐపిఎస్.,**



**అగ్ని ధార న్యూస్,( రామగుండం):** రాజీమార్గం రాజమార్గమని, కక్షలు, కార్పణ్యాలతో ఏమీ సాధించలేమని, రాజీపడితే ఇద్దరూ గెలిచినట్లేనని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు. ఈ మేరకు సిపి గురువారంరోజున పత్రికా ప్రకటనను విడుదల చేశారు. ఈ నెల 13వ తేదీన జరుగనున్న జాతీయ లోక్ అదాలత్ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం జరుగుతుందని తెలిపారు. రాజీపడదగిన కేసులలో క్రిమినల్ కంపౌండ బుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, కుటుంబపరమైన నిర్వాహణ కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, బ్యాంకు రికవరీ, టెలిఫోన్ రికవరీ కేసులు, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ కేసులో, ఇతర రాజీ పడ్డ దగిన కేసుల్లో కక్షిదారులు రాజీ పడాలని సూచించారు. రాజీ మార్గం రాజ మార్గ మని చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని, డబ్బులను వృథా చేసుకోవద్దని సూచించారు. జుడిషియల్ డిపార్ట్మెంట్ ఇచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పోలీస్ అధికారులు కోర్టు విధులు నిర్వహించే కానిస్టేబుల్ లు పోలీస్ సిబ్బంది రాజీపడ్డ దగిన కేసులను లను గుర్తించి ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి రాజీ పడేటట్లు అవగాహన కల్పించాలని సూచించారు. లోక్ అదాలత్ ద్వారా బాధితులకు సత్వరమే న్యాయం జరుగుతుందని పోలీస్ కమిషనర్ తెలిపారు.

## జిల్లా పోలీసు కార్యాలయాన్ని తనిఖీ




**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా:**వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయాన్ని వార్షిక తనిఖీల్లో భాగంగా జోగుళాంబ జోన్–7 డిఐజి ఎల్.ఎస్. చౌహాన్ ఐపీఎస్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ స్వాగతం పలికారు.డిఐజి వివిధ విభాగాల రికార్డులను తనిఖీ చేసి ఎప్పటికప్పుడు నవీకరిస్తూ పెండెన్సీ లేకుండా చూడాలని సూచించారు. ఫిర్యాదు దారుల పట్ల గౌరవంగా వ్యవహరిస్తూ సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామాల్లో జరిగే అసాంఘిక కార్యకలాపాలపై పటిష్ట చర్యలు చేపట్టాలని, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు క్రమం తప్పకుండా నిర్వహించాలని సూచించారు. అలాగే జాతీయ లోక్ అదాలత్ ద్వారా రాజీ కుదుర్చుకోవడాన్ని ప్రోత్సహించాలని, పోలీస్ రికార్డుల్లో 5 విధానం అమలు చేయాలని డిఐజి పేర్కొన్నారు. జిల్లా శాంతి భద్రతల పరిరక్షణలో ఎస్పీ చర్యలపై సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ వీరారెడ్డి, డీఎస్పీలు, సీఐలు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, ఎస్సైలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు

## నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న శ్రీ చైతన్య స్కూల్ సీజ్



**అగ్నిధార న్యూస్ కొత్తకోట వనపర్తి జిల్లా :** కొత్తకోట మదనాపురం రోడ్డులో నడుస్తున్న శ్రీ చైతన్య స్కూల్ నిబంధనలకు విరుద్ధంగా నిర్వహించబడుతోందని గుర్తించి, పాఠశాల గుర్తింపును రద్దు చేస్తూ జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాలు జారీ చేశారు.ఆదేశాల మేరకు సెప్టెంబర్ 10న విద్యాశాఖ అధికారులు పాఠశాలను సీజ్ చేయడానికి వెళ్లగా, ప్రిన్సిపాల్, బిల్డింగ్ యజమానులు, కొంతమంది స్థానిక నాయకులు అడ్డంకులు సృష్టించారు. దీంతో కొత్తకోట ఎస్సైకి సమాచారం ఇవ్వగా, పోలీసులు భద్రత కల్పిస్తామని హామీ ఇచ్చారు.ఈ నేపథ్యంలో సెప్టెంబర్ 11న పోలీసుల సహకారంతో పాఠశాలను అధికారికంగా సీజ్ చేశారు.


## వృత్తి శిక్షణ అభ్యర్థులకు పరీక్షలు

**సర్టిఫికెట్లు అందజేసిన ఆర్జీవన్ జీఎం**




**అగ్ని ధార న్యూస్,( రామగుండం):** గోదావరిఖని ఆర్ సి ఓ ఏ క్లబ్ లో సింగరేణి సేవా సమితి ఆర్జీవన్,హైదరాబాద్ కు చెందిన ఖాధీ గ్రామోద్యోగ మహా విద్యాలయం సంయుక్త ఆధ్వర్యంలో వృత్తి విద్యలో శిక్షణ పొందిన అభ్యర్థులకు గురువారం పరీక్షలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి అర్జీ1 ఏరియా జిఎం డి.లలిత్ కుమార్,ఆర్టీ1సేవా అధ్యక్షురాలు అనిత లలిత్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరై అభ్యర్థులకు పరీక్ష పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లడుతూ ప్రస్తుత సమాజానికి అనుగుణంగా చదువుతో పాటు ప్రతి ఒక్కరు వృత్తి శిక్షణలో నేర్చుకొని ప్రావీణ్యం సాధించి సొంతంగా యూనిట్స్ నెలకొల్పుకొలోపాలని సూచించారు.వృత్తి శిక్షణలో నేర్చుకుని పరీక్షలు రాసిన వారికి సర్టిఫికెట్స్ కూడా త్వరలోనే ఇవ్వనున్నట్లు తెలిపారు.581 మందికి గాను 403 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యారని వెల్లడించారు.సామాజిక భాధ్యత,స్వయం ఉపాధి కల్పనలో భాగంగా నిరుద్యోగ యువతులు,మహిళలకు జీవనోపాధి కల్పించేందుకు వివిధ వృత్తి శిక్షణ తరగ తులను నిర్వహించినట్లు చెప్పారు.టైలరింగ్,మగ్గంవర్క్స్,బ్యూటీషియన్,ఫ్యాషన్ డిజైనింగ్ కోర్సులలో శిక్షణ ఇచ్చినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరి అరెల్లి పోషం పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి,సేవా కో ఆర్డినేటింగ్ ఆఫీసర్ హన్మంతరావు,లేడీస్ క్లబ్ సెక్రటరీ శిరీష,ఖాధీ గ్రామోద్యోగ మహ విద్యాలయ కో–ఆర్జినేటర్ డి.శివకుమార్,సేవ సమితి కో–ఆర్డినేటర్ మేడి తిరుపతి పాల్గోన్నారు.

## ఫేక్ ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్ సృష్టించి డబ్బులు వసూలు ప్రయత్నం హెచ్చరిక జారీ చేసిన ఎమ్మెల్యే మేఘారెడ్డి




**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా:** వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి పేరుతో కొందరు వ్యక్తులు ఫేక్ ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్ సృష్టించి, ప్రజలకు మెసేజులు పంపుతూ డబ్బులు వసూలు చేస్తున్న ఘటన వెలుగుచూసింది.ఈ విషయం పై స్పందించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి, “ఆ అకౌంట్ పూర్తిగా నకిలీది, ఎవ్వరూ నమ్మకండి. డబ్బులు ఇవ్వకండి” అని హెచ్చరిక జారీ చేశారు. ఇటువంటి మోసపూరిత కార్యకలాపాలు గమనించినవారు నేరుగా తన దృష్టికి లేదా స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ప్రజలు మోసపోవకుండా అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. ఫిర్యాదు చేయవలసిన ఫోన్ నెంబర్: 9494216666

http://www.agnidharanews.com
అగ్నిధార
నిజాల నిప్పు కణిక

# తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్సవాలను. ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలి.

**తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను పాఠ్యాంశంలో చేర్చాలి.**

**తెలంగాణ సాయుధ పోరాటాన్ని హైజాక్ చేయాలని చూస్తున్న బిజెపి.**

**సిపిఐ నగర కార్యదర్శి కామ్రేడ్ కే కనకరాజ్.**



**అగ్నిధార న్యూస్ ,(రామగుండం):** తెలంగాణ సాయధ పోరాట చరిత్రను పాఠ్యాంశంలో చేర్చాలని,ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని సీపీఐ నగర కార్యదర్శి కామ్రేడ్ కే.కనక రాజ్ డిమాండ్ చేశారు.గురువారం రోజున స్థానిక మెయిన్ చౌరస్తా లో తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్సవాల సభ సిపిఐ రామగుండం నగర సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సభ ప్రారంభానికి ముందు తెలంగాణ సాయుధ పోరాట యోధుల చిత్రపటానికి సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు కామ్రేడ్ గోసిక మోహన్, కామ్రేడ్ గౌతం గోవర్ధన్ ఏ ఐ టి యు సి కేంద్ర ఉప ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ మడ్డి ఎల్లాగౌడ్ లు పూల మాలలు వేశారు.అనంతరం జరిగిన సభలో వక్తలు మాట్లాడుతూ 1947 ఆగస్టు 15న దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ నీ తెలంగాణలో మాత్రం ప్రజలు నిజాం నిరంకుశ పాలన లో మగ్గుతూ అనేక అవస్థలు పడుతున్నారని నిజాం నిరంకుశ పాలనకు చరమగీతం పాడేందుకు కామ్రేడ్ రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి ,మఖ్దూం మోహియొద్దిన్ లు ఇచ్చిన సాయుధ పోరాట పిలుపునందుకొని నిజాం సేనలతో దొరలు భూస్వాములతో వీరోచితంగా పోరాడి 4500 మంది కమ్యూనిస్టులు అమరులైనారని అన్నారు.తొలి అమరుడు దొడ్డి కొమురయ్య,షేక్ బందగి లాంటి ఎందరో వీరుల రక్తంతో తెలంగాణ గడ్డ ఎరుపెక్కిందని అన్నారు.మూడు వేల గ్రామాలు విముక్తి చేసి పది లక్షల ఎకరాల భూమిని పంచారని తెలిపారు.ఇంతటి చారిత్రక పోరాటాన్ని బిజెపి హైజాక్ చేయాలని చూస్తున్నదని కమ్యూనిస్టులు రజాకా ర్లతో చెలిమి చేశారని అబద్ధపు ప్రచారాలు చేస్తూ రాజకీయ లబ్ది పొందాలని చూస్తున్నదని ఆరోపించారు. చరిత్ర తెలియని బిజెపి నాయకులు అబద్ధపు ప్రచారాలు చేస్తే చరిత్రహీనులుగా మిగులుతారని వారన్నారు. ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం సాయుధ పోరాట వారోత్సవాలను అధికారికంగా నిర్వహించాలని సాయుధ పోరాట చరిత్రను పాఠ్యాంశాలలో చేర్చాలని వారు డిమాండ్ చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ తాళ్లపల్లి మల్లయ్య మార్కాపూర్ సూర్య జిల్లా సమితి సభ్యులు కామ్రేడ్ మాటేటి శంకర్, టి.రమేష్ కుమార్, పార్టీ, ప్రజా సంఘాల నాయకులు కామ్రేడ్ ఎం ఏ గౌస్, పడా ల కనకరాజు,ఎర్రల రాజయ్య,వై. లెనిన్, అసల నవీన్, సిరిసిల్ల మల్లేష్ , టి ఆర్ సుందర్ రాజ్, బుర్ర భాస్కర్,సుధీర్ , అబ్దుల్ కరీం,చిలుముల రాజయ్య, కే.జగన్, ఆసాల నవీన్, గుంపుల కుమారస్వామి, జైపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యల పరిష్కారానికే ప్రధమ ప్రాధాన్యత ఇవ్వాలి





**అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ), రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) జె . అరుణ శ్రీ**

**అగ్నిధార న్యూస్,( రామగుండం):** ప్రజల సమస్యల పరిష్కారానికే ప్రధమ ప్రాధాన్యం ఇవ్వాలని అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ), రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) జె . అరుణ శ్రీ అన్నారు. జూన్ 2 నుండి సెప్టెంబర్ 10 వరకు నిర్వహించిన వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక ముగింపు పురస్కరించుకొని నగర పాలక సంస్థ కార్యాలయం లో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక విజయవంతం చేయడంలో నగర పాలక సంస్థ అధికారులు సిబ్బంది అందరూ భాగస్వాములయ్యారని అభినందించారు. వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక లో చేపట్టిన కార్యక్రమాలతో భవిష్యత్తులో నగరంలో మంచి మార్పు కనిపిస్తుందని అన్నారు. ఇదే స్ఫూర్తిని ఇక ముందు కూడా కొనసాగించాలని అన్నారు. ఈ సంధర్భంగా వంద రోజుల కార్యాచరణ ప్రణాళికను విజయవంతం చేయడంలో కీల పాత్ర పోషించి మంచి పని తీరు కనబర్చిన నగర పాలక సంస్థ సిబ్బందికి జ్ఞాపికలను ప్రదానం చేశారు. జ్ఞాపికలను అందుకున్న వారిలో సీనియర్ అసిస్టెంట్ శ్రీపాల్ ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ మధుకర్ ఎం ఐ ఎస్ ఆపరేటర్ శ్రీ కాంత్ సానిటరీ జవాన్ యూసుఫ్ జూనియర్ అసిస్టెంట్ సౌమ్య వార్డు అధికారులు రామకృష్ణ మంగ వార్డ్ అసిస్టెంట్ మహేష్ కంప్యూటర్ ఆపరేటర్ లింగయ్య ఎ ఇ జమీల్ వర్క్ ఇన్స్పెక్టర్ సి హెచ్ ఆంజనేయు లు ఎలెక్ట్రిసియన్ తిరుపతి లైన్ మెన్ శ్రీనివాస్ టి పి ఓ నవీన్ టి పి బి ఓ అశోక్ మెప్మా టి ఎం సి మౌనిక సి ఓ శమంతక మణి ఆర్ పి రమా జ్యోతి సిస్టమ్ మేనేజర్ సుధాకర్ ఉన్నారు. వంద రోజుల పాటు కార్యక్రమాన్ని డిప్యూటీ కమీషనర్ నాయిని వెంకట స్వామికి శాలువా కప్పి సత్కరించి మెమెంటో బహుకరించారు. పర్యవేక్షించిన ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ మారుతి ప్రసాద్ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి అసిస్టెంట్ కమిషనర్ వెంకటేశ్వర్లు సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్ మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు. కాగా అంతకుముందు వార్డు అధికారులతో కమిషనర్ (ఎఫ్ ఎ సి) జె. అరుణ శ్రీ సమావేశం నిర్వహించారు. తమ పరిధిలో ఉన్న పశువులను గణించాలని అన్నారు. చెత్త సేకరించే వాహనాలకు రూట్ మ్యాప్ రూపొందించాలని అన్నారు. ప్రతి ఇంటిని అస్సెస్మెంట్ చేసి ఇంటి నెంబర్ కేటాయించాలని అన్నారు. ప్రజలకు మున్సిపల్ సేవలను అందుతున్న తీరును వార్డు అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ చేయాలని అన్నారు

# రాబోయే స్థానిక ఎన్నికల్లో బంజారాల సత్తా చూపించాలి

**మండల నూతన అధ్యక్ష కార్యవర్గ సభ్యులు ఎన్నిక**

**రాష్ట్ర లంబాడి హక్కుల పోరాట సమితి ఉపాధ్యక్షుడు జర్పుల దశరథ్ నాయక్**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కడ్తాల్ మండలంలో లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు జర్పుల దశరథ్ నాయక్ ఆధ్వర్యంలో ఉమ్మడి మై సిగండి పరిధిలోని నాలుగు గ్రామ పంచాయతీలలో ఎల్ హెచ్ పిఎస్ గ్రామ కమిటీ నియామక ప్రక్రియ జరిగింది. మండల స్థాయి బంజారా నాయకులతో సహా ఈ కమిటీ లో ని పాల్గొన్నారు. ఈ కమిటీలో మైసిగండి గ్రామపంచాయతీ నుండి ఎల్ హెచ్ పిఎస్ గ్రామ అధ్యక్షుడిగా రామావత్ ప్రవీణ్ కుమార్ నాయక్, గానుమర్ల తండా గ్రామపంచాయతీ నుండి జర్పుల కిషన్ నాయక్, పెద్దవేములోని బాయి తండా నుండి కొర్ర శ్రీను నాయక్, గడ్డమీది తండా నుండి సభావట్ శ్రీను నాయక్ ఎన్నికయ్యారు. వారితోపాటు ఉపాధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు కార్యవర్గ సభ్యులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా దశరథ్ నాయక్ మాట్లాడుతూ.. త్వరలోనే మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో ఎల్ హెచ్ పి ఎస్ గ్రామ కమిటీల ఎన్నికల తర్వాత మండల స్థాయి కమిటీలు ఎన్నిక చేసుకొని తర్వాత తాలూకా స్థాయి కమిటీ ఏర్పాటు చేసుకొని తాలూకా స్థాయిలో 20,000 మంది బంజారాలతో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ సభకు వివిధ రాష్ట్రాల నుంచి ప్రముఖులు రానున్నారని తెలిపారు బంజారా బిడ్డలు ఎవరికంటే తక్కువ కాదని బంజారాలను చిన్నచూపు చూస్తున్న కొంతమందికి రాబోయే స్థానిక ఎన్నికల్లో బంజారాల సత్తా చూపిస్తామని తెలిపారు అదేవిధంగా అంచలంచలుగా ఎదుగుతున్న నన్ను కొంతమంది కంకణం కట్టుకొని దుష్ప్రచారం చేస్తూ అనగదొక్కాలని చూస్తున్నా వ్యక్తికి ఏ పార్టీ వారైనా సరే ఓడ గొట్టి తీరుతామని హెచ్చరించారు రాబోవు కాలంలో భవిష్యత్తు తరాలు బహుజన వాదానిదేనని తెలిపారు రాబోవు కాలంలో బంజారా సోదరులు ఏక తాటిపై వచ్చి బంజారాల కోసం పార్టీలకు అతీతంగా పనిచేయాలని విజ్ఞప్తి చేశారు తాలుకలో 35% బంజారా బిడ్డల ఓట్లు ఉన్నాయని బంజారా బిడ్డలు ఎవరికి అనుకుంటే వాళ్లే ఎమ్మెల్యేలు అవుతారని సూచించారు కావున మనం కలిసికట్టుగా పని చేయాలని బంజారా సోదరులకు విజ్ఞప్తి చేశారు కార్యక్రమంలో మాజీ సర్పంచులు తులసి రామ్ నాయక్ ,శ్వేతా, భూనాథ్, డైరెక్టర్ సేవ్య నాయక్, మాజీ ఉప సర్పంచ్ శారద పాండు, రమణ నాయక్, నాయకులు శ్రీను, లక్ష్మణ్ నాయక్ ,సోమ్లా నాయక్, భీమ నాయక్, మోతిలాల్, రాజు, రాజశేఖర్, జగన్ తేజు, హరి, నాగేష్ ,బన్సీలాల్, రమేష్, గణేష్, సరియా, రవి, దత్తు, మల్లేష్, శ్రీకాంత్ , రాజేష్, నరేష్, గోపాల్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటా

**కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ధ్యాప నిఖిల్ రెడ్డి**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** ఊర్కొండ మండల పరిధి లోని రేవల్లి గ్రామానికి చెందిన పోలె భవాని గ్రామ శివారు లోని వ్యవసాయ బావిలో దూకి మరణించడం జరిగింది.స్థానిక స్థానిక నాయకుల ద్వార విషయం తెలుసుకున్న ఊర్కొండ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ధ్యాప నిఖిల్ రెడ్డి మృతురాలి కుటుంబానికి సాను భూతి తెలుపుతూ 5000 ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు అయ్యుబ్ పాష ఊర్కొండపేట దేవస్థాన కమిటీ డైరెక్టర్ వెంకటయ్య, నాయకులు రొడ్డ బంగారు, వెంకటయ్య,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళాలు స్వయం ఉపాధి తో ఎదగడం అభినందనీయం



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కడ్తాల్ పట్టణంలోని 2వ వార్డులో కంబాలపల్లి సాయిలు మంజుల కూతురు దీపిక నూతన కుట్టు మిషన్ షాప్ కార్యక్రమనికి ముఖ్య అతిధిగా పాల్గొని రిబ్బన్ కట్ చేసి ప్రారంబించిన మాజీ జెడ్పీటీసీ జర్పుల దశరథ్ నాయక్ ఈ కార్యక్రమంలో, కంబాలపల్లి అంజి, కంబాలపల్లి శ్రీకాంత్,రమ్య, దుర్గని, నరేందర్,రాజ, నిల, కాలే కవిత,బిక్కు నాయక్, దినేష్, పాల్గొన్నారు.

## రైతులకు సరిపడ యూరియా అందజేయాలి

**డి ఎ ఓ ఉషారాణి నీ కలిసిన సింగల్ విండో డైరెక్టర్ కొప్పుల జగన్**




**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి ఆదేశాల మేరకు మాడుగుల మండలంలోని రైతులకు తగినంత యూరియా పంపిణీ చేయవలసిందిగా జిల్లా డి ఎ ఓ ఉషా ని వారి కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు పి ఎ సి ఎస్ డైరెక్టర్ జగన్ గౌడ్ సీనియర్ నాయకుడు శ్రీనివాస్ రెడ్డి, ఈ సందర్భంగా డి ఎ ఓ ఉషారాణి మాట్లాడుతూ మాడ్గుల మండలానికి సరిపడా యూరియా సరఫరా చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. సానుకూలంగా స్పందించిన డి ఎ ఓ కి రైతుల తరుపున కృతజ్ఞతలు తెలిపారు.

## రైతులకు అందుబాటులో యూరియా

**రైతులు ఎవరూ ఆందోళన చెందవద్దు**

**ఆమనగల్లు సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కడ్తాల మండల కేంద్రంలో రైతన్నలు ఎవరు ఆందోళన చెందవద్దని ప్రస్తుతం అందుబాటులో 20 టన్నుల యూరియా రైతులకు సరఫరా చేసేందుకు సిద్ధంగా ఉంచామని డిసిసిబి డైరెక్టర్ ఆమనగల్లు, కడ్తాల్ సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా తెలిపారు. గురువారం రైతులకు టోకెన్లను అందజేసి యూరియా పంపిణీ చేస్తామని ఆయన తెలిపారు. రైతులు ఎవరు ఆందోళన చెందకుండా వారి వారి టోకెన్లు తీసుకెళ్లి యూరియాను తీసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో, కడ్తాల్ మాజీ సర్పంచ్ లక్ష్మీనరసింహారెడ్డి, ఆమనగల్ ఏఎంసీ డైరెక్టర్ నరేష్, మండల వ్యవసాయ అధికారినీ కవిత తదితరులు ఉన్నారు.

## వరద,ముంపు ప్రాంతాల్లో పర్యటించిన మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్

**వనపర్తి :** మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ ఈరోజు కురిసిన భారీవర్షాలకు వరదతో ముంపుకు గురైన లోతట్టు రాజీవ్ గృహ కలప,ఎస్. సి,ఎస్.టి వసతి గృహాలు,జంగిడిపురం,భగీరథ కాలనీ తదితర ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మర్రికుంట చెరువు అలుగు పారడం,పీర్లగుట్ట నుంచి వచ్చిన వరదలతో రాజీవ్ గృహ కల్పలో మోకాళవరకు నీళ్లు చేరడంతో ప్రజలను అప్రమత్తం చేసి మిగతా ప్రాంతాలంలో నిలిచిన నీటిని మున్సిపల్ సిబ్బందితో సహాయక చర్యలు చేపట్టడం జరిగిందని వివరించారు. ఈ రోజు అతిభారీ వర్షాలు ఉండడం వల్ల పట్టణంలోని లోతట్టు ప్రాంతాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు.

## ఉప్పల ట్రస్ట్ ద్వారా మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

ట్రస్టు ఛైర్మెన్ ఉప్పల వెంకటేష్



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి మండలంలోని లింగసానిపల్లి గ్రామానికి చెందిన సంపంగి అంజనమ్మ అనారోగ్యంతో మరణించడం జరిగింది.విషయాన్ని గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మృతురాలి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ ఆర్థిక సహాయం జరిగింది.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు పరశరాములు,గ్రామ కమిటీ అధ్యక్షుడు అజయ్, కొండల్,లింగారెడ్డి, శంకర్ రమేష్,బీరప్ప,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## మృత దేహానికి నివాళులు అర్పించిన బిఆర్ఎస్ నాయకులు



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి పట్టణంలోని నేషనల్ థియేటర్ ప్రొప్రైటర్ దీపక్ కుమార్ అనారోగ్యంతో బాధపడుతు మరణించడం జరిగింది.విషయం తెలుసుకున్న మున్సిపల్ మాజీ చైర్మన్ ఎడ్మ సత్యం, రాచోటి శ్రీశైలం వారి నివాసానికి చేరుకొని మృతదేహానికి నివాళులర్పిస్తూ వారి కుటుంబ సభ్యులకు సాను భూతి ప్రకటించడం జరిగింది.ఈ కార్యక్రమంలో , కిరణ్,సంతోష్, భాస్కర్, సత్యనారాయణ, మల్లేష్, బాలయ్య పాల్గొన్నారు.

## సింగీతం గ్రామపాలన అధికారిగా బాధ్యతలు చేపట్టిన విక్రమ్



అగ్నిధారన్యూస్ "(సంగారెడ్డి)" భూ సమస్యలు లేని ఆదర్శ రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం కొన్ని రెవెన్యూ గ్రామాలను కలిపి ఒక క్లస్టర్ గా మార్చి వాటి నిర్వాణ కోసం కొత్తగా గ్రామ పాలన అధికారులను విధులలోకి తీసుకున్నారు అందులో భాగంగా సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలంలోని సింగీతం గ్రామంలో గురువారం గ్రామ పంచాయతీ నందు గ్రామపాలన అధికారిగా విక్రమ్ బాధ్యతలు చేపట్టారు ఈ కార్యక్రమంలో మండల మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ప్రభాకర్ మహిపాల్ వీరేశం బాలయ్య బోయిని విట్టల్ రాజు రమేష్ గ్రామస్తులు ఉన్నారు

## ఉప్పల వెంకటేష్ పై కాంగ్రెస్ నాయకుల అసత్యపు ప్రచారం సరికాదు

బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఒగ్గు మహేష్



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** గత రెండు రోజుల క్రితం అమనగల్లు పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నిర్వహించిన విలేఖరుల సమావేశంలో ఉప్పల వెంకటేష్ పై అసత్యపు ఆరోపణలు చేయడం సరికాదు అని కడ్తల్ మండల బిఆర్ఎస్ పార్టీ నాయకుడు ఒగ్గు మహేష్ అన్నారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ,ఎమ్మెల్యే కసి రెడ్డి నారాయణరెడ్డి గురించి ఉప్పల వెంకటేష్ ఎలాంటి సందర్భాలలో కానీ సమావేశంలో మాట్లాడలేదు అని అలాగే ఆర్ ఆర్ రోడ్డుకు వ్యతిరేకంగా రైతులతో ఎలాంటి సమావేశాలు కానీ నిర్వహించలేదు అన్నారు కల్వకుర్తి నియోజక వర్గంలో ఉప్పల చారి ట్రబుల్ ట్రస్టు ఛైర్మెన్ ఉప్పల వెంకటేష్ తన ట్రస్టు ద్వారా పేద ప్రజలకు చేస్తున్న సేవా కార్యక్రమాలతో ప్రజల నుండి మాన్యత పొందుతున్నారు నియోజక వర్గంలో ప్రజల నుంచి వస్తున్న స్పందన చూసి ఓర్వ లేక అబద్ధపు నిందలు వేసి కుట్రలు అసత్యపు ప్రచారం చేస్తున్నారు అని కాంగ్రెస్ పార్టీ నాయకులు వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలి అని ఒగ్గు మహేష్ అన్నారు

# ప్రసిద్ధి గాంచిన శివాలయాన్ని దర్శించుకోవడం అదృష్టం





**రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** వికారాబాద్ జిల్లాలోని అనంతగిరి కొండలలో ఉన్న బుగ్గ రామలింగేశ్వర స్వామి ఆలయాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి మరియు ఫుడ్ కమిషన్ సభ్యులు ఈ సందర్భంగా ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఒక ప్రసిద్ధి గాంచిన పుణ్యక్షేత్రం.ఈ ఆలయంలోని శివలింగం క్రింద నుంచి ఏడాది పొడవునా నిరంత రాయంగా ఒక భూగర్భ ప్రవాహం ఉంటుంది,ఈ నీరు సమీపంలోని చెరువులోకి చేరుతుంది.ఆయన అన్నారు ఈ ఆలయానికి 500 సంవత్సరాల చరిత్ర ఉందని ఈ ఆలయాన్ని దర్శించుకోవడం అదృష్టంగా భావిస్తున్నట్లు ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి తెలిపారు.

# కృత్రిమ మేధస్సు పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు చర్యలు

- రాష్ట్ర ఐటి, పరిశ్రమలు శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు
- ముత్తారం మండలంలోని అడవి శ్రీరాంపూర్ గ్రామంలో ఏఐ కంప్యూటర్ ల్యాబ్ ను ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు





**అగ్నిధార న్యూస్ మంథని:** కృత్రిమ మేధస్సు పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర ఐ.టి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కోరారు. గురువారం రాష్ట్ర మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షతో కలిసి ముత్తారం మండలంలోని అడవి శ్రీరాంపూర్ గ్రామంలో పాఠశాలలో ఏఐ కంప్యూటర్ ల్యాబ్, ఉపాధ్యాయులకు విద్యార్థులకు ఎల్ఎంఎస్ పుస్తకాల పంపిణీ, టి ఫైబర్ ద్వారా గ్రామానికి ఏర్పాటుచేసిన సీసీటీవీ ను ప్రారంభించారు.

**ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ...**

అడవి శ్రీరాంపూర్ గ్రామంలో ప్రతి ఇంటి వద్ద టి ఫైబర్ కనెక్షన్ అందించడం జరిగిందని అన్నారు.పాఠశాలలో ఏఐ ల్యాబ్ ద్వారా ప్రతి విద్యార్థికి మెరుగైన విద్య అందుతుందని అన్నారు.హైదరాబాద్ లోని ప్రముఖ ప్రైవేటు పాఠశాలలకు దీటుగా మారుమూల ముత్తారం ప్రాంతంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు సౌకర్యం కల్పించేందుకు ఏఐ కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.భవిష్యత్తులో వచ్చే సాంకేతికతను అలవాటు చేసుకుంటూ పోటీ ప్రపంచానికి విద్యార్థులను సిద్ధం చేయాలని అన్నారు.మంథని నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలలను పూర్తి స్థాయిలో డిజిటల్ క్లాస్ లను ఏర్పాటు చేయాలని, దీని కోసం సిఎస్ఆర్ నిధులు వినియోగిస్తామని అన్నారు.రోబోటిక్స్, డ్రైవర్ లెస్ కార్లు వంటి సాంకేతిక అంశాలు పిల్లలకు నేర్పాలని అన్నారు.మంథని లో ఉన్న ప్రోటో టైపింగ్ ఇన్నోవేషన్ సెంటర్ ను విద్యార్థులు వాడుకోవాలని మంత్రి సూచించారు.ఏఐ టూల్స్ (కృత్రిమ మేధస్సు) పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తుందని అన్నారు. టీచర్స్ కు కూడా ఏ.ఐ బోధన పై శిక్షణ అందిస్తామని అన్నారు. పాఠశాలలో విద్యార్థులకు ఇంగ్లీష్ స్పీకింగ్ స్కిల్ రావాల్సిన అవసరం ఉందని, దీని కోసం అవసరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు.అనంతరం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రోసింగ్ అందజేశారు. అడవి శ్రీరాంపూర్ గ్రామపంచాయతీ లోని టీ ఫైబర్ ద్వారా హైదరాబాదులోని కమాండ్ కంట్రోల్ కు అనుసంధానమైన టెక్నాలజీని ప్రారంభించారు.అంతకుముందు ముత్తారం మండలంలోని దర్యాపూర్ వద్ద 2 కోట్ల 80 లక్షల, పోతారం వద్ద రెండు కోట్ల 20 లక్షలతో నిర్మించనున్న సబ్ స్టేషన్ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు.ముత్తారం తాసిల్దార్ కార్యాలయంలో 18 మంది కళ్యాణ్ లక్ష్మి లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు.డి ఎం ఎఫ్ టి నిధుల ద్వారా ముత్తారం మండలంలోని పలు పాఠశాలలు అంగన్వాడీ కేంద్రాల మరమత్తు కోసం రెండు కోట్ల 81 లక్షలతో చేపట్టిన పనులను మంత్రి శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ గౌడ్, ఆర్.డి.ఓ. సురేష్, హౌసింగ్ పీడీ రాజేశ్వర్, తహసిల్దార్, ఎంపిడిఓ, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## నవ భారత్ సాక్షరతా అవగాహన కార్యక్రమం



**అగ్నిధార న్యూస్ చిన్నంబావి మండలం.** చిన్నంబావి మండల పరిధిలోని జడ్.పి.హెచ్.ఎస్ పెద్ద దగడలో "ఉల్లాస్ నవ భారత్ సాక్షరత కార్యక్రమం" పై అవగాహన సమావేశం జరిగింది. ప్రతి గ్రామపంచాయతీ నుండి ఒక ఉపాధ్యాయుడు, ఒక వివోఏ లు పాల్గొనేలా ఈ సమావేశాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మండల విద్యా అధికారి పి.ఆర్. రాజేందర్ రావు అధ్యక్షత వహించారు. ఆయన మాట్లాడుతూ "ఉల్లాస్ కార్యక్రమం సమాజంలో జీవితాంతం నేర్చుకునే వాతావరణాన్ని ఏర్పరచడమే ప్రధాన లక్ష్యం. 15 సంవత్సరాలు పైబడిన మరియు అధికారిక విద్యను కోల్పోయిన నిరక్షరాసుల కోసం బలమైన అభ్యాస పర్యావరణాన్ని సృష్టించడం ద్వారా వారిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దడం ఉల్లాస్ యొక్క ఉద్దేశ్యం" అని అన్నారు.ఈ సమావేశంలో రిసోర్స్ పర్సన్స్‌గా అనుకలి శివరాముడు, కే. శివశంకర్, సెర్ప్ కమ్యూనిటీ కోఆర్డినేటర్ శ్యామల, మాధవ స్వామి తదితరులు పాల్గొని కార్యక్రమం ప్రాముఖ్యతపై సూచనలు ఇచ్చారు.


## రైతులు పంటల వివరాలను ఆన్లైన్ లో నమోదు చేసుకోవాలి:ఏవో సారిక



**అగ్నిధారన్యూస్ "(సంగారెడ్డి)"** రాయికోడ్ మండలంలోని అన్ని గ్రామాల రైతులు తమ పొలాలలో వేసిన పంటల వివరాలను తమ గ్రామాల వ్యవసాయ విస్తీర్ణ అధికారులకు తెలిపి వాటిని ఆన్లైన్ లో నమోదు చేసుకోవాలని,ఆన్లైన్ లో నమోదు చేసుకోవడం ద్వారా సీసీఐ లో అమ్మడానికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా వుంటుంది కావున ఈనెల 30వ తేదీ వరకు రైతులు తమ పట్టా పాస్ బుక్ ను తీసుకుని ఆయా క్లస్టర్ ల ఏఈఓ లను కలవాలని మండల వ్యవసాయ అధికారి సారిక గురువారం ఓ ప్రకటన లో తెలిపారు.

# రేణు మర్డర్ కేసులో కొత్త కోణాలు

**హైదరాబాద్ :** కూకట్‌పల్లి రేణు అగర్వాల్ (50) మర్డర్ కేసులో నిందితుల కోసం పోలీసుల గాలింపు కొనసాగుతుంది. ఇంట్లో పని చేసే హర్ష, పక్క ఇంట్లో పని చేసే రోషన్ ఈ హత్య చేసినట్లు పోలీసులు నిర్ధారణకు వచ్చారు. ఫింగర్ ప్రింట్స్ మ్యాచ్ అవ్వడంతో ఆ ఇద్దరే హత్య చేసినట్లు నిర్ధారణ. లాకర్ వివరాలు చెప్పకపోవడంతో రేణు అగర్వాల్ ను హర్ష చిత్రహింసలకు గురి చేశాడు. మరోవైపు ఇంట్లో ఎలాంటి బంగారం పోలేదని కుటుంబ సభ్యులు అంటున్నారు. రేణు ఆగర్వాల్ ఒంటి మీద ఉన్న బంగారం మాత్రమే నిందితులు తీసుకెళ్లినట్లు గుర్తించారు. ఇదే ఇంట్లో పనిచేయటంతో పాటు ఇక్కడే నివాసం ఉంటున్న హర్ష, రోషన్. వీరికి 15వేల రూపాయల జీతం ఇస్తున్నట్టు గుర్తింపు. హత్యకు ఉపయోగించిన కత్తితోపాటు, నిందితులు ఇంట్లో వదిలేసిన రక్తపు మరకలతో ఉన్న బట్టలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారుకూకట్‌పల్లి రేణు అగర్వాల్ మర్డర్ కేసులో మరో షాకింగ్ విషయం కూడా వెల్లడైంది. రేణు అగర్వాల్‌ను కిరాతకంగా హత్య చేసిన హర్ష, రోషనల వయసు 20 సంవత్సరాలుగా గుర్తింపు. మృతురాలి శరీరంపై 20కు పైగా కత్తి పోట్లు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. హత్య అనంతరం రేణు అగర్వాల్ ఒంటి మీద బంగారం ఎత్తుకెళ్లారు. మొత్తం 50 వేల రూపాయల నగదు, 5 తులాల బంగారం ఎత్తుకెళ్లి ఉంటారని పోలీసులు అనుమానిస్తున్నారు. రేణు అగర్వాల్ అరవకుండా ఆమె గొంతులో హర్ష కత్తెరతో పొడిచినట్లు గుర్తించారు. మొత్తం రెండు కత్తులను హత్యకు నిందితులు ఉపయోగించారు. హత్య చేసిన 2 కత్తులు, కత్తెర, కుక్కర్, రక్తపు బట్టలను పోలీసులు సీజ్ చేశారు. దారుణానికి పాల్పడింది రేణు ఇంట్లో వంట మనిషిగా పనిచేస్తున్న యువకుడితో పాటు మరొకరు అని పోలీసులు అనుమానిస్తున్నారు. సనత్ నగర్‌లో స్టీల్ దుకాణం నడుపుతున్న రాకేశ్ అగర్వాల్, రేణు అగర్వాల్ దంపతులు స్వాన్ లేక్ గేటెడ్ కమ్యూనిటీలో నివసిస్తున్నారు. రోషన్ అనే యువకుడు తొమ్మిదేళ్లుగా రేణు బంధువుల ఇంట్లో పనిచేస్తున్నాడు. అతడే 11 రోజుల క్రితం జార్ఖండ్‌కు చెందిన హర్ష్‌ను రేణు ఇంట్లో వంట మనిషిగా పనికి కుదిర్చాడు. ఈ క్రమంలో హర్ష్, రోషన్ కలిసి కుట్రకు తెరదీశారు. డబ్బు కోసం కన్నింగ్ ప్లాన్ వేశారు. బుధవారం ఉదయం రాకేశ్, వారి కుమారుడు శుభం దుకాణానికి వెళ్లిన తర్వాత రేణు ఇంట్లో ఒంటరిగా ఉన్నారు. ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని ఆమెను హత్య





చేసి బంగారం, నగదు ఎత్తుకెళ్లారు. డబ్బు, నగలు ఎక్కడున్నాయో చెప్పాలని రేణును నిందితులు చిత్రహింసలు పెట్టారు. ఆమె చెప్పకపోవడంతో కూరగాయల కత్తులతో గొంతు కోసి, తలపై కుక్కర్‌తో బలంగా కొట్టి హత్య చేశారు. ఆ తర్వాత ఇంట్లోని లాకర్లను బద్దలు కొట్టి, అందినంత డబ్బు, నగలను సూట్‌కేసులో నింపుకుని పారిపోయారు. అంతేకాకుండా హత్య చేసిన తర్వాత రక్తపు మరకలతో ఉన్న దుస్తులను అక్కడే వదిలేసి, స్నానం చేసి కొత్త దుస్తులు ధరించారు. అనంతరం ఇంటికి తాళం వేసి, రాకేశ్ కుటుంబానికి చెందిన స్కూటీపై పరారయ్యారు. 5 గంటల సమయంలో రేణుకు ఆమె భర్త, కుమారుడు ఫోన్ చేసినా స్పందించలేదు. దీంతో రాకేశ్ ఇంటికి వచ్చి తలుపు తట్టగా లోపల నుంచి ఎవరూ తీయలేదు. దీంతో ప్లంబర్‌ను పిలిపించి వెనుక వైపు నుంచి లోపలికి పంపించారు. ప్లంబర్ తలుపు తీయగానే లోపలికి వెళ్లిన రాకేశ్‌కు హాల్లో కాళ్లు, చేతులు తాళ్లతో కట్టేసి ఉన్న రేణు రక్తపు మడుగులో పడి కనిపించారు. తల, శరీర భాగాలపై తీవ్ర గాయాలు ఉండటంతో వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. సీసీ కెమెరాల ఫుటేజ్‌లో నిందితులు ఖాళీ చేతులతో లోపలికి వచ్చి, సూట్‌కేసుతో వెళ్లినట్లు రికార్డు అయింది. ప్రస్తుతం పోలీసులు నిందితులైన హర్ష్, రోషన్‌ల కోసం 5 బృందాలను ఏర్పాటు చేసి గాలిస్తున్నారు. కూకట్‌పల్లి ఏసీపీ రవికిరణ్ రెడ్డి కేసు వివరాలు మీడియాకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'స్వాన్ లేక్ రేణు అగర్వాల్ హత్య కేసులో ఐదు బృందాలను ఏర్పాటు చేశాం. జార్ఖండ్ కు సైతం ఒక బృందాన్ని పంపించాం. కూకట్‌పల్లి నుంచి మాదాపూర్ వైపు టూ వీలర్ మీద వెళ్లినట్టు గుర్తించాం. రేణు అగర్వాల్ ఇంట్లో 11 రోజులు పాటు చాలా నమ్మకంగా హర్ష పనిచేశాడు. హర్ష తో పాటు రోషన్ ఇద్దరు కూడా ఝార్ఖండ్ సంబంధించిన నిందితులు. వీరిని కోల్‌కతాలో ఉన్న సెక్యూరిటీ ఏజెన్సీ ఏజెంట్ శంకర్ అనే వ్యక్తి ద్వారా హైదరాబాదులో పనిలో ఉంచాడు. రేణు, రాకేష్ అగర్వాల్ కు సనత్ నగర్ లో స్టీల్ వ్యాపారం ఉంది. వీరు మార్వాడిస్ కావటంతో ఇంట్లో ఎక్కువ మొత్తంలో డబ్బు ఉంటుంది అని భావించి నిందితులు ఈ దారుణానికి పాల్పడి ఉంటారని' ఏసీపీ రవికిరణ్ రెడ్డి తెలిపారు.

# పల్లెల్లో అంతర్గత రోడ్ల అభివృద్ధికి కృషి చేస్తా





**అంతర్గత రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపనలు**

**గొర్లవీడు గ్రామంలో సీసీ కెమెరాలను ప్రారంభించిన ఎమ్మెల్యే..**

**జయశంకర్ భూపాలపల్లి.** గ్రామీణ ప్రాంత ప్రజలకు రాకపోకలు సులభతరం చేయడం, వ్యవసాయ ఉత్పత్తులకు రవాణా సౌకర్యం కల్పించడం, విద్యార్థులు, కార్మికులు, రోగులు సులభంగా ప్రయాణించేలా చేయడం లక్ష్యంగా భూపాలపల్లి నియోజకవర్గంలోని అన్ని పల్లెల్లో అంతర్గత రోడ్ల అభివృద్ధికి కృషి చేస్తానని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. గురువారం భూపాలపల్లి నియోజకవర్గంలోని భూపాలపల్లి మండలంతో పాటు గణపురం మండలంలోని వివిధ గ్రామాల్లో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పర్యటించారు. వివిధ అభివృద్ధి పనులకు జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి తో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మొత్తం రూ.390 లక్షల వ్యయంతో వివిధ గ్రామాల్లో రోడ్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. భూపాలపల్లి మండలం కమలాపూర్ గ్రామంలో కమలాపూర్ నుండి పెద్దాపూర్ వరకు రూ.20 లక్షలు, ఎస్ యం కొత్తపల్లి నుండి దొమ్మటిపల్లి చెరువు వరకు రూ.100 లక్షలు, గొర్లవీడు గ్రామంలో జడ్పీ రోడ్డు నుండి మల్లయ్యపల్లి వరకు రూ.20 లక్షలు, ట్రాన్స్ఫార్మర్ నుండి మొరంచవాగు వరకు రూ.20 లక్షలు. గణపురం మండలం రంగారావుపల్లి నుండి దశరథం తండా వరకు రూ. 20 లక్షలు, వీర్లపల్లి(బంగ్లాపల్లి) నుండి చక్రవర్తిపల్లి వరకు రూ.20 లక్షలు, బంగ్లాపల్లి ఎస్సీ కాలనీ నుండి మామిడి తోట వరకు రూ.20 లక్షలు, సీతారాంపూర్ నుండి కొండాపూర్ వరకు రూ.20 లక్షలు, అప్పయ్యపల్లి తూపురం నుండి కొండంపల్లి వరకు రూ.20 లక్షలు, గణపురం చీరలపల్లి చింతల నుండి లబ్బదండ వాగు వరకు రూ.130 లక్షలతో వ్యవసాయ పొలాలకు వెళ్లే అంతర్గత రోడ్ల నిర్మాణపనులకు ఎమ్మెల్యే శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ... గ్రామీణ రహదారులు బాగుంటేనే ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని, అందుకోసం ప్రభుత్వ నిధులతో పాటు ఇతర పథకాల ద్వారా కూడా రహదారి పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి రోడ్డు సౌకర్యం అందే వరకు కృషి చేస్తానని ఎమ్మెల్యే చెప్పారు. అభివృద్ధి అన్నది పట్టణాలకు మాత్రమే పరిమితం కాకుండా, పల్లెల్లో కూడా సమానంగా ఉండాలి అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. గొర్లవీడు గ్రామంలో సీసీ కెమెరాలను ప్రారంభించిన ఎమ్మెల్యే జీఎస్సార్..నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలకపాత్ర పోషిస్తాయని ఎమ్మెల్యే జీఎస్సార్ అన్నారు. భూపాలపల్లి మండలం గొర్లవీడు గ్రామంలో గ్రామ దాతల సహకారంతో సుమారు రూ.2 లక్షల 50 వేల వ్యయంతో 20 సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకున్నారు. కాగా, సీసీ కెమెరాల ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఎక్కడైతే శాంతిభద్రతలు పటిష్టంగా ఉంటాయో, అక్కడే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ప్రజల రక్షణ, భద్రత గురించి పోలీసులు ఎల్లవేళలా పనిచేస్తున్నట్లు తెలిపారు. దొంగతనాలు, నేరాలు, రోడ్డు ప్రమాదాలు, నిందితులను తొందరగా పట్టుకునేందుకు సీసీ కెమెరాలు ఎంతో దోహదపడతాయన్నారు. గొర్లవీడు గ్రామస్తులు దాతల సహకారంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం మంచి విషయమన్నారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల ప్రజలు కూడా ముందుకువచ్చి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రజల్లో అవగాహన కల్పించి ముఖ్య పాత్ర పోషించిన భూపాలపల్లి పోలీసులను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పలువురు ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, పోలీసులు, కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామస్తులు ఉన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వైద్య ఖర్చులకు ఆర్థిక సహాయం

**ఆరోగ్యం తిరిగి పొందడానికి ఇచ్చిన సాయం జీవితాంతం గుర్తుండిపోతుంది**

**క్లబ్ అధ్యక్షులు మేకల మారుతి యాదవ్**

**కమాన్ పూర్ :** లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీకాలనీ ఆధ్వర్యంలో బేగంపేట గ్రామానికి చెందిన ఉదరి కొమురయ్య ఇటీవల అనారోగ్య కారణాలతో అతని కాలు తీసివేయడం జరిగింది. తన పరిస్థితిని ఎల్ సి ఐ ఎఫ్ కోఆర్డినేటర్ మొల్లురి శ్రీనివాస్ దృష్టికి తీసుకురాగా వెంటనే క్లబ్ సభ్యులతో చర్చించి పున్నం మధుకర్ రెడ్డి,గంట వెంకటరమణ రెడ్డి, మేకల మారుతి యాదవ్, దొంతుల సురేష్, టీవీ సురేష్ బాబు, అద్దూరి శేషి కుమార్, ముస్త్యాల శ్రీనివాస్, లక్ష్మీనారాయణ,దొడ్ల శ్రీనివాస్, అబ్బు కేశవ రెడ్డి, ఎల్లంకి రామరావు, కాటం సత్యం, గడ్డం శ్రావణ్ కుమార్, మురహరిరావు సహకారంతో 10,000 ఆర్థిక సహాయం మరియు గుండ శ్రీనివాస్,కుమార్ ల సహకారంతో 25కిలోల బియ్యం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు మేకల మారుతి యాదవ్ మాట్లాడుతూ సమాజంలో ఎవరైనా కష్టాల్లో ఉన్నప్పుడు సహాయం చేయడామే లయన్స్‌క్లబ్ ధ్యేయంగా పనిచేస్తుంది. పరిస్థితి వివరించిన వెంటనే స్పందించిన దాతలకు లైన్స్ క్లబ్ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం మాజీ జడ్పీటీసీ క్లబ్ డైరెక్టర్ క్లబ్ డైరెక్టర్లు గంట వెంకటరమణ రెడ్డి మాట్లాడుతూ మేము చేసిన ఈ చిన్న సహాయం కొమురయ్య ఆరోగ్య పునరుద్ధరణకు దోహదపడాలని, ఇంకా ఎవరైనా దాతలు ఉంటే సంప్రదించాలని




కోరుతూ భవిష్యత్తులో కూడా సభ్యుల సహకారంతో ఇలాంటి సేవా కార్యక్రమాలను మరిన్ని కొనసాగిస్తాము అని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానికులు పాల్గొన్నారు.

## ఉప రాష్ట్రపతిగా ఎన్నికైన సిపి రాధాకృష్ణన్ కి శుభాకాంక్షలు

చిన్నంబావి మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు బొగ్గు కురుమయ్య.



**అగ్నిధార న్యూస్ చిన్నంబావి మండలం.** చిన్నంబావి మండల కేంద్రంలోని బిజెపి పార్టీ మండల అధ్యక్షులు బొగ్గు కురుమయ్య మాట్లాడుతూ భారతదేశ 15 వ ఉప రాష్ట్రపతిగా ఎన్నికైన గౌరవనీయులు సిపి రాధాకృష్ణన్ కు చిన్నంబావి మండల ప్రజల తరఫున ఆర్థిక శుభాకాంక్షలు తెలియజేశారు. సిపి రాధాకృష్ణ అసలు పేరు చంద్రపురం పొన్న స్వామి రాధాకృష్ణన్. ఈయన 1957లో తమిళనాడులో జన్మించారు. 16 ఏళ్ల వయసు నుంచే ఆర్ఎస్ఎస్. జెన్ సంగ్లే సంఘాలలో పనిచేశారు. 1998. 99 సంవత్సరంలో కోయంబత్తూర్ నుంచి బిజెపి పార్టీ తరఫున ఎంపీగా గెలుపొందారు. 2024 జులై లో మహారాష్ట్ర గవర్నర్ గా ఎన్నికయ్యారు సిపి రాధాకృష్ణన్ కు ఆర్ఎస్ఎస్ నేపథ్యం ఉంది. దేశ ప్రధాని నరేంద్ర మోడీ బీసీ సామాజిక వర్గానికి చెందిన సిపి రాధాకృష్ణన్ నీతి నిజాయితీ నిబద్ధతకు మారుపేరు లాంటి వ్యక్తి అని బిజెపి పార్టీ ఎన్డీఏ కూటమి అభ్యర్థిగా బిజెపి పార్టీ ప్రకటించడం చాలా సంతోషకరం అన్నారు. బిజెపి పార్టీ చిన్నంబావి మండల అధ్యక్షులు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు

## అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్లను పట్టుకున్న పోలీసులు

**అగ్నిధారా న్యూస్ /శంకరా పట్నం/సెప్టెంబర్ 11** శంకరపట్నం మండలం గురువారం



రోజున కేశవపట్నం గ్రామానికి చెందిన జుల సాయి అను వ్యక్తి ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తుండగా కేశవపట్నం గ్రామంలో పట్టుకొని, కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహించారు సబ్ ఇన్స్పెక్టర్ శేఖర్ రెడ్డి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## నేపాల్ తాత్కాలిక ప్రభుత్వ అధిపతిగా ఇంజనీర్ కుల్మన్ ఘీసింగ్ నియామకం

**హైదరాబాద్ :** నేపాల్‌లో హింసాత్మక నిరసనలతో నెలకొన్న రాజకీయ సంక్షోభానికి తాత్కాలికంగా తెరపడింది. యువత (జెన్-జి) చేపట్టిన ఉద్యమం తీవ్రరూపం దాల్చడంతో ఓలి ప్రభుత్వం కుప్పకూలింది. దీంతో దేశాన్ని ఎన్నికల వరకు నడిపేందుకు ఏర్పాటైన అపద్ధర్మ ప్రభుత్వ సారథిగా ప్రముఖ ఇంజనీర్, నేపాల్ విద్యుత్ అథారిటీ అధిపతి కుల్మన్ ఘీసింగ్ ఎంపికయ్యారు. దేశంలో విద్యుత్ కోతలకు చరమగీతం పాడిన వ్యక్తిగా, అవినీతి మరకలేని స్వచ్ఛమైన నేతగా ఆయనకు మంచి పేరుంది. అవినీతి, అసమర్థ పాలనకు వ్యతిరేకంగా జెన్-జి యువత చేపట్టిన ఉద్యమం తీవ్ర రూపం దాల్చడంతో ఓలి ప్రధాని పదవి నుంచి తప్పుకోగా, నిరసనకారులు పార్లమెంటు భవనానికి నిప్పుపెట్టారు. ఈ అనూహ్య పరిణామాల నేపథ్యంలో తాత్కాలిక ప్రభుత్వ ఏర్పాటుకు చర్చలు జరిగాయి. తొలుత ఖాట్మండు మేయర్ బాలెన్ షా, మాజీ ప్రధాన న్యాయమూర్తి సుశీలా కార్కీ పేర్లు బలంగా వినిపించాయి. రాజ్యాంగ, న్యాయపరమైన అడ్డంకులతో పాటు, తన వయసు కూడా సహకరించదని సుశీలా కార్కీ తప్పుకున్నారు. దీంతో అందరికీ ఆమోదయోగ్యుడైన కుల్మన్ ఘీసింగ్‌కు దేశ నాయకత్వ బాధ్యతలు అప్పగించారు. మంగళవారం నుంచి నిరసనలు ఉగ్రరూపం దాల్చడంతో దేశ పాలనా పగ్గాలను సైన్యం చేపట్టింది. నేపాల్ ఆర్మీ చీఫ్ జనరల్ అశోక్ రాజ్ సిగ్దెల్ జెన్-జి ప్రతినిధులు, ఇతర ముఖ్య నేతలతో చర్చలు జరిపారు. తాత్కాలిక ప్రభుత్వ ఏర్పాటులో తమను కూడా భాగస్వాములను చేయాలని కొంతమంది యువకులు ఆర్మీ హెడ్‌క్వార్టర్స్‌ను కోరినట్లు స్థానిక మీడియా పేర్కొంది.

## మురికికూపంలో వినాయకుడి విగ్రహాలు

**హైదరాబాద్ :** అత్యంత వైభవంగా హైదరాబాద్‌లొ గణపతి శోభా యాత్ర, లక్షలాదిగా గణేష్ విగ్రహాల నిమజ్జనం ఈనెల 6వ తేది ముగిసింది. హుస్సేన్ సాగర్‌లోకి భారీ గణనాథుల విగ్రహాలు, ప్రతీ ఇంట్లో పూజించిన చిన్న విగ్రహాలను భక్తిశ్రద్ధలతో ఊరేగింపుగా తెచ్చి గంగమ్మ ఒడికి సాగనంపారు. ఇక్కడి వరకూ అంతా బాగానే ఉంది. కానీ తాజాగా హుస్సేన్ సాగర తీరంలో ముక్కలుగా , చెత్తకుప్పలో పడిఉన్న గణపతి విగ్రహాలు కలచివేస్తున్నాయి. 11రోజులపాటు నిష్టగా వినాయకుడిని పూజించి, స్వామికి చిన్న లోటు జరగకుండా నైవేద్యాలతో మొక్కులు తీర్చుకున్నారు. ఇప్పుడు హుస్సేన్ సాగరతీరంలో వినాయకుడి విగ్రహాలు మురికి కూపంలో పడి ఉన్నాయి. చుట్టూ చెత్త, డప్పింగ్ యార్డ్ ను తలపించేలా, వ్యర్థాల మధ్య గణపతి విగ్రహాలు విసిరివేసినట్లుగా పడివున్నాయి. ఇన్నాళ్లు పూజించి నిమజ్జనం తరువాత గణపతికి తీరని అవమానం చేస్తున్నామా అనే వాదనలకు బలం చేకూరుతుంది. హైదరాబాద్ నగర వ్యాప్తంగా లక్షానలభైవేల మండపాలు ఏర్పాటు చేశారు. వినూత్నంగా విగ్రహాలు, ఎత్తైన విగ్రహాలు, అందమైన ఆకృతిలో గణపతి విగ్రహాలు ఏర్పాటు చేశారు. కానీ దాదాపు ఎక్కవశాతం మండపాల్లో ఏర్పాటు చేసిన విగ్రహాలు ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో తయారు చేసిన వినాయక విగ్రహాలే. ఇప్పుడు అవే విగ్రహాలు నిమజ్జనం తరువాత ముక్కలుగా హుస్సేన్ సాగర్ ఒడ్డున పడిఉన్నాయి. చెత్త కుప్పలో ఇష్టదైవాన్ని విసిరేసినట్లుగా పరిస్దితులు దర్శనమిస్తున్నాయి. మన వీధిలో, కాలనీలో భక్తిశ్రద్ధలతో మొక్కిన గణపతికి ఇప్పుడు ఈ దుస్దితేంటనే ప్రశ్నలు ఆలోచింపజేస్తున్నా యి. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలు నీటిలో కరగవు, వాటివల్ల సాగర్ లో కాలుష్యం తప్పదు. ఇవన్నీ తెలిసినా , మీడి?యా ద్వారా విపరీతంగా ప్రచారం చేస్తున్నా, మార్పు మాత్రం అంతంత మాత్రమే. ఫలితం ఇదిగో ఇలా బొజ్జగణపతికి భక్తి రూపంలో మనం చేస్తున్నది తీరని పాపం కాదా..? పవిత్రంగా పూజించి ఇలా అపవిత్రంగా విసిరేస్తామా అనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మట్టి విగ్రహాలు ప్రతీ మండపంలో ఏర్పాటు చేస్తే, ప్రతీ ఇంట్లో మట్టి విగ్రహాలను మాత్రమే పూజిస్తే.. గణేష్ నిమజ్జనం తరువాత హుస్సేన్ సాగర తీరాన ఈ హృదయవిదారక దృశ్యాలు ఉండవు.

Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com